

2లో

## గొప్ప మానవతావాది దీన్ దయాళ్ : బండి సంజయ్




# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 26, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు




## విశ్వవిద్యాలయాల్లో మౌలిక

# సదుపాయాలు కల్పిస్తాం

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

### శాతవాహన యూనివర్సిటీలో వసతి గృహాలకు శంకుస్థాపన

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధి జరిగిందనీ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాతవాహన యూనివర్సిటీలో 20కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నూతన గిరిజన బాలుర, బాలికల వసతి గృహాల నిర్మాణ పనులకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లు శంకుస్థాపన చేశారు.

2లో



2లో

### పర్యావరణాన్ని కాపాడుకుంటేనే

# ఆరోగ్యం : పొన్నం

### పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి : మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: ప్రతి కాలనీలో స్వచ్ఛత కమిటీలు ఏర్పాటు చేసుకోవాలనీ రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.. స్వచ్ఛతా హీ సేవా 2025 కార్యక్రమంలో భాగంగా గురువారం కరీంనగర్ నగరంలోని లోయర్ మానేరు డ్యాం సమీపంలో " ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్" నినాదంతో పరిశుభ్రత పనుల కార్యక్రమం (శ్రమదానం) నిర్వహించారు. విద్యార్థులతో కలిసి మానేరు పరిసరాల్లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను స్వయంగా మంత్రి తొలగించారు..



### ప్రారంభమైన

# వైన్స్ టెండర్లు

2లో

### ఈనెల 26 నుండి అక్టోబర్ 18 వరకు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో 2025 2027 సంవత్సరం వరకు కొనసాగానున్న వైన్ షాప్‌లకు టెండర్ అప్లికేషన్లు సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 18 వరకు కొనసాగను న్నాయి. ఈ వైన్ షాపుకు డ్రాను కలెక్టర్ సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డ్రా ప్రక్రియను చేపట్టారు. దీనికి సంబం ధించి జగిత్యాల జిల్లాలో గల 71 షాపులకు గాను 14 గౌడ కులస్తులకు, 8 ఎస్సీలకు కేటాయించారు.




## నేర నియంత్రణలో

# ప్రజలను భాగస్వామ్యం చేయండి

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్‌కు నూతన లోగో ఆవిష్కరణ..
నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించిన సీపీ గౌష్ ఆలం

2లో

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: నేర నియంత్రణలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ముందుకు సాగాలని అధికారులకు సీపీ గౌస్ ఆలం సూచించారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో గురువారం నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన కరీంనగర్ పోలీస్ కమీషనరేట్‌కు ప్రత్యేకంగా రూపొందించిన నూతన లోగోను అధికారికంగా ఆవిష్కరించారు.

## విశ్వవిద్యాలయాల్లో మౌలిక

# సదుపాయాలు కల్పిస్తాం

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

### శాతవాహన యూనివర్సిటీలో వసతి గృహాలకు శంకుస్థాపన



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధి జరిగిందనీ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాతవాహన యూనివర్సిటీలో 20కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నూతన గిరిజన బాలుర,బాలికల వసతి గృహాల నిర్మాణ పనులకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లుశంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పేద, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు హాస్టల్ వసతి కావాలని రాష్ట్రం తీసుకున్న నిర్ణయం చాలా అభినందనీయమ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసి,గిరిజన బిడ్డల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తుందన్నారు. విశ్వవిద్యాల యాలలో ఉన్నత విద్యను నేర్చుకోవడం కొరకు విద్యార్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూనేను మార్క్ ఫెడ్ చైర్మన్ గా ఉన్నప్పుడు,మాజీ మంత్రి జీవన్ రెడ్డితో కలిసి 200 ఎకరాల్లో శాతవాహన యూనివర్సిటీ తెచ్చుకున్నామని గుర్తుచేశారు. హాస్టల్ కి 20 కోట్ల రూపాయలు నిధులు కేటాయించిన మంత్రి లక్ష్మణ్ కుమార్‌కి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత గత పది సంవత్సరాల్లో శాతవాహన యూనివర్సిటీ అభివృధి జరుగుతుందని భావించాను, కానీ గత పాలకుల చేతిలో నిరక్ష్యాన్లికి గురైందని ఆరోపించారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో కట్టించిన కాంపౌండ్, అప్పటి అభివృద్ధి తప్ప ఏమి అభివృద్ధి చేయలేదనీ విమర్శించారు..కొత్తగా ఒక్క విద్యాసంస్థ తేలేదన్నారు.ఇప్పుడు కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో హుస్నాబాద్ కి ఇంజనీరింగ్ కాలేజి, కరీంనగర్‌కి లా కాలేజి తెచ్చుకున్నామని తెలిపారు.ఫార్మసీ కాలేజీ లు తెచ్చుకున్నామని అన్నారు.గత ప్రభుత్వంలో అన్ని జిల్లాల తరువాత కరీంనగర్‌కి ప్రభుత్వ మెడికల్ కాలేజీ వచ్చిందన్నారు. గతంలోనే కోరుట్లకి వ్యవసాయ కాలేజి తెచ్చుకున్నాం,పెద్దపల్లికి ఇంజనీరింగ్ కాలేజి తెచ్చుకున్నామని చెప్పారు.ప్రభుత్వం సంక్షేమం,అభివృధి కార్యక్రమా లతో కొనసాగుతుందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు.రాబోయే కాలంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచేలా పని చేస్తామన్నారు .మౌలిక వసతులు ప్రభుత్వం నుండి ఏర్పాటు చేస్తాం,మంచి నాణ్యమైన విద్య అందించాలని యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కి తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా దేశ విదేశాల్లో ఇక్కడికి అడ్మిషన్లు పొందేలా ఎదగాలన్నారు.ఎంట్రన్స్ ఎగ్జామ్ లో మొదటి 100 ర్యాంకులు కూడా శాతవాహన యూనివర్సిటీ లోనే తీసుకుంటాం,అనే విధంగా విద్యార్థులు పోటీ పడాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో గిరిజనుల అభివృద్ధి కొరకు గిరిజన సంక్షేమ శాఖ నుండి 125 కోట్ల రూపాయలకు కేటాయించాలని పొన్నం ప్రభాకర్, మంత్రి లక్ష్మణ్ కుమార్‌కి వినతి పత్రాన్ని అందజేశారు.శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా సౌకర్యాలు, మౌలిక నిర్మాణాల పట్ల చాలా చొరవ చూపిస్తుందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా పాలకవర్గ సహకారంతో నాణ్యమైన విద్యను అందించడానికి విశ్వవిద్యాలయాన్ని అన్ని రంగాలలో ముందు ఉంచడానికి లక్ష్యసాధన కొరకు కృషి చేస్తానన్నారు.. కలెక్టర్ పమేల సత్పతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ఉపాధి అవకాశాలను ఏర్పాటు చేస్తుందన్నారు. నాణ్యమైన ఉన్నత విద్యతోనే విద్యార్థులు మంచి ఉద్యోగాలు సంపాదించుకుంటారని తెలిపారు. విశ్వవిద్యాలయాలలో మౌలిక సదుపాయాలు సరిగ్గా ఉంటేనే నాణ్యమైన విద్య కూడా విద్యార్థులకు అందుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్,వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన వైన్స్ టెండర్లు

## ఈనెల 26 నుండి అక్టోబర్ 18 వరకు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా లో 2025 2027 సంవత్సరం వరకు కొనసాగానున్న వైన్) షాప్ లకు టెండర్ అప్లికేషన్లు సెప్టెంబర్ 26నుంచి అక్టోబర్ 18 వరకు కొనసాగనున్నాయి. ఈ వైన్ షాపుకు డ్రాను కలెక్టర్ సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డ్రా ప్రక్రియ ను చేపట్టారు . దీనికి సంబంధించి జగిత్యాల జిల్లాలో గల 71 షాపులకు గాను 14 గౌడ కులస్తులకు ,8 ఎస్సీలకు కేటాయించారు. ఇట్టి 22 షాపులకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎక్సైజ్ సూపరిండెంట్, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి, జిల్లాఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో గౌడ మరియు ఎస్సీ రిజర్వేషన్ల కోసం డ్రా తీయడం జరిగింది. వైన్ షాప్ అప్లికేషను సెప్టెంబర్ 26 నుంచి తీసుకోనున్నారు ఒక్కొక్క అప్లికేషన్ ఫీజు రూ .300000 కాగా వైన్ షాపు పిరియడ్ రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం నిర్ణయించింది అని జిల్లా ప్రొబేషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఏ . సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ సిఐ సిహెచ్. రాజమౌళి జగిత్యాల సిఐ వై.సర్వేశ్వరరావు ఎస్ఐలు మేఘమాల, రాజేందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.ఈ నెల 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరించనున్నారు. అప్లికేషన్లు ఇచ్చేందుకు ఆఖరి గడువు వచ్చే నెల(అక్టోబర్) 18వ తేదీ కాగా, వచ్చే నెల 23వ తేదీన దుకాణాల లైసెన్స్ కేటాయించేందుకు డ్రా తీయనున్నారు. డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయి.




# పర్యావరణాన్ని కాపాడుకుంటేనే ఆరోగ్యం

### పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి : మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ప్రతి కాలనీలో స్వచ్ఛత కమిటీలు ఏర్పాటు చేసుకోవాలనీ రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.. స్వచ్ఛతా హీ సేవా 2025 కార్యక్రమంలో భాగంగా గురువారం కరీంనగర్ నగరంలోని లోయర్ మానేరు డ్యాం సమీపంలో " ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్" నినాదంతో పరిశుభ్రత పనుల కార్యక్రమం (శ్రమదానం) నిర్వహించారు.విద్యార్థులతో కలిసి మానేరు పరిసరాల్లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను స్వయంగా మంత్రి తొలగించారు..ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూస్వచ్ఛతా హీ సేవా 2025 కార్యక్రమంలో బాగంగా అన్ని మున్సిపాలిటీ ,గ్రామాల్లో ప్రతి ఒక్కరు" ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్" నినాదంతో చుట్టూ ఉన్న పరిసరాలు శుభ్రం చేసుకోవాలని తెలిపారు.ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు ప్రజల సహకారం కావాలన్నారు.ఇది ఒకరోజు జరిగే కార్యక్రమం కాదు,ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు.హైదరాబాద్ లో ఒక విద్యార్థి ప్రతి ఆదివారం రెండు గంటలు లేక్స్ క్లీన్ చేస్తున్నారు,ఇలా అందరూ అలవర్చుకోవాలనీ కోరారు.కాలుష్యాన్ని తగ్గించి, పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు.తిన్న తర్వాత వచ్చే కవర్లు ప్లాస్టిక్ తదితర వాటిని రోడ్లపై పడవేయకూడదన్నారు.తడి, పొడి చెత్తగా వేటు వేరుగా ఏర్పాటు చేయాలన్నారు.పర్యావరణాన్ని కాపాడుకుంటూనే ఆరోగ్యంగా ఉంటామన్నారు..భవిషత్ తరాలకు ఆరోగ్య సమాజాన్ని అందించాలన్నారు.దేశ రాజధానిలో కాలుష్యంతో ఉండే పరిస్థితి లేదన్నారు. తెలంగాణ లో అలాంటి పరిస్థితి రాకుండా ఉండడానికి పెద్ద ఎత్తున మొక్కలు పెంచే కార్యక్రమం చేస్తున్నామని అన్నారు.ఇవీ పాలసీ తీసుకొచ్చాం, ప్రజలంతా ఎలక్ట్రిక్ వాహనాల వైపు మళ్లుతున్నారనీ చెప్పారు.కరీంనగర్ జిల్లా అధికారులు తీసుకున్న ప్రతిజ్ఞ నిర్ణయం ప్రకారం జీవితంలో వారితో పాటు,ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడుకోవాలనీ పిలుపునిచ్చారు. సమాజ సేవ పట్ల ప్రజలు ఉండాలన్నారు.. ప్రతి ఒక్కరు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు,ఉద్యోగులు, పోలీసులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని ఆనకట్టకు ఇరువైపులా చీపురుతో శుభ్రం చేశారు. చెత్తను, ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు.




# గొప్ప మానవతావాది దీన్ దయాళ్

# కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

### ఖాదీ వస్త్రాలు కొనుగోలు చేసిన సంజయ్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కొందరు మరణించే వరకు జీవిస్తారు, కొందరు మరణించాక కూడా జీవిస్తూనే ఉంటారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.రెండో కోవకు చెందిన గొప్ప వ్యక్తి, మానవతావాది పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ, నవజ్యోల భారత మహానాయకుడని తెలిపారు. మహోన్నతమైన ఈ శతాబ్దపు రుషి,గొప్ప రచయిత, పాత్రికేయుడు, రాజనీతిజ్ఞుడు అని కొని యాడారు. ఏకాత్మతా మానవతా సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన మహో న్నతుడని తెలిపారు. గురువారం పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.ఈ దేశంలో భోజనం లేకుండా ఏ ఒక్కరూ అలమటించకూడదనే ఉద్దేశంతో అంత్యోద య సిద్ధాంతాన్ని తీసుకొచ్చిన మహనీయుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని సంజయ్ చెప్పారు. అధికారమే పరమావధిగా కాకుండా సేవే లక్ష్యంగా రాజకీయా లను కొనసాగించాలని చెప్పిన గొప్ప వ్యక్తి"అని కొనియాడారు. దేశ రక్షణ కోసం నిరంతరం సిద్ధంగా ఉండాలని భారత సైన్యంతోపాటు జన సంఘ్ కార్యకర్తలను కూడా పాకిస్తాన్ తో జరిగిన యుద్ధానికి పంపిన గొప్ప దేశభక్తుడు దీన దయాళ్ అని తెలిపారు.ఈ సందర్భంగా బండి సంజయ్ ఖాదీ వస్త్రాలను కొనుగోలు చేశారు...

# నేర నియంత్రణలో

# ప్రజలను భాగస్వామ్యం చేయండి

### కరీంనగర్ పోలీస్ కమీషనరేట్‌కు నూతన లోగో ఆవిష్కర..

### నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించిన సీపీ గౌష్ ఆలం



**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** నేను నియంత్రణలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ముందుకు సాగాలని అధికారులకు సీపీ గౌస్ ఆలం సూచించారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో గురువారం నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన కరీంనగర్ పోలీస్ కమీషనరేట్‌కు ప్రత్యేకంగా రూపొందించిన నూతన లోగోను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ లోగోను ఇకపై రాష్ట్ర పోలీసు లోగోతో పాటు పోలీసుల యూనిఫామ్‌పై ధరించవచ్చని కమీషనర్ తెలిపారు. హైదరా బాద్, సైబరాబాద్, రాచకొండ తర్వాత సొంత లోగోను కలిగి ఉన్న నాలుగో కమీషనరేట్‌గా కరీంనగర్ నిలిచిందని ఆయన పేర్కొన్నారు.అనంతరం, సమావేశంలో పాల్గొన్న అధికారులకు కమీషనర్ గౌష్ ఆలం పలు కీలక సూచనలు చేశారు. పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను సమర్థవంతంగా అమలు చేసి, ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచూ సందర్శించి సిబ్బంది పనితీరును పర్యవేక్షి ం చాలన్నారు. ఎస్.హెచ్.ఓ.లు పోలీస్ స్టేషన్లను, పరిసరాలను పరిశుభ్రం గా ఉంచి, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. డివిజన్‌ను సెక్టార్లు, సబ్‌సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్‌కి ఒక ఇన్‌ఛార్జ్‌ని నియమించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచాలని, మాదక ద్రవ్యాలు, అక్రమ ఇసుక రవాణా, పీ.డీ.ఎస్. బియ్యం అక్రమ రవాణా, పేకాట స్థావరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. గంజాయి నిర్మూలన కోసం పాఠశాలలు, కళాశాలల్లో ఖియాంటీ డ్రగ్ కమిటీలనుఖి ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని సూచించారు. పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని, హైదరాబాద్‌లో అమలు చేస్తున్న ట్రాఫిక్ నివారణ చర్యలను అనుసరించాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలను ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ (పరిపాలన), భీంరావు (ఏ.ఆర్.), పలువురు ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# వృద్ధాప్యంలో దంత సమస్యలకు ఆధునిక పరిష్కారం

**-సీనియర్ దంతవైద్య నిపుణులు,**
**ఇంప్లాటాలజిస్ట్ డాక్టర్ హరి విక్రమ్**
**-టీపీసీఏ ఆధ్వర్యంలో సీనియర్ సిటీజేన్స్‌కు**
**దంత సమస్యల పరిష్కారంపై అవగాహన సదస్సు**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :

వృద్ధాప్యంలో దంత సమస్యలు తీవ్ర దుష్ప్రభావాలను చూపుతాయని జగిత్యాల జిల్లా కేంద్రం బ్రహ్మణవాడలో ఉన్న అభిషేక్ సూపర్ స్పెషాలిటీ దంతవైద్య శాల ఇంప్లాంట్ సెంటర్ సీనియర్ దంత వైద్య నిపుణులు డాక్టర్ హరి విక్రమ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ కార్యాలయంలో పెన్షనర్లకు, సీనియర్ సిటిజెన్లకు దంత సమస్యల పరిష్కారముపై అవగాహన కల్పించారు. డాక్టర్ హరి విక్రమ్ మాట్లాడుతూ దేశంలో 60 ఏళ్ళు దాటిన వారిలో పూర్తిగా దంతాలు కోల్పోయే వారు సుమారు 30 నుంచి 40 శాతం మంది ఉంటారన్నారు. నోటి ఆరోగ్య సంరక్షణ ను నిరక్ష్యం చేస్తే దంతాలు త్వరగా ఊడిపోతాయని, వృద్ధాప్యంలో ఎదురవుతున్న దంత సమస్యలకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కారం లభిస్తుం దన్నారు. నోటి శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వక పోతే వయసు పై బడుతున్న కొద్దీ దంతాలు ఊడిపోతాయన్నారు. ధీన్తో ఆహారాన్ని సరిగా నమిలితినలేని పరిస్థితి ఉంటుందన్నారు. ముఖంలోనూ మార్పులు కనిపిస్తుంటాయని, ఈ సమస్యలకు ఇప్పుడున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కృత్రిమ దంతాలను అమర్చ వచ్చున్నారు. కట్టుడు దంతాల మాదిరిగా కాకుండా ఇప్పుడు వస్తున్న అధునాతన ఇంప్లాంట్లు సహజ సిద్ధంగా అమరుతాయని చెబుతూ పిల్లలకు, పెద్దలకు కలుగుతున్న పలు దంత సమస్యలు..పరిష్కారంపై వివరించారు. ఈ కార్యక్రమంలో టీ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.హన్మంత్ రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులు దిండిగాల విఠల్, కట్ట గంగాధర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్ మోహన్, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, కార్యదర్శి వీరారెడ్డి, రాయికల్ అధ్యక్షుడు వై.వేణుగోపాల్ రావు, మెట్ పల్లి అధ్యక్షుడు మురళి, తదితరులు పాల్గొన్నారు.



## యువత దీన్ దయాల్ ఉపాధ్యాయ అడుగు జాడల్లో నడవాలి

వేములవాడ, ప్రభాతవార్త:



దేశ యువత పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అడుగు జాడల్లో నడవాలని బిజెపి పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ అన్నారు. బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో వేములవాడలోని బిజెపి కార్యాలయంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దీన్ దయాల్ చిత్ర పటానికి వారు పూలమాలలు వేశారు. అనంతరం మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ అధ్యక్షుడి, భారతీయ జనతా సంఘం ఉపాధ్యక్షునిగా ఉంటూ శ్యాం ప్రకాష్ ముఖర్జి మరణం అనంతరం ఆపద సమయంలో పార్టీ అధ్యక్షుడి సేవలు అందించి భారత దేశానికి బిజెపి సేవలందించేందుకు పునాదులు వేశారని గుర్తు చేశారు. అనంతరం కన్వీనర్ పిన్నింగి హనుమాన్లు, రేగుల రాజ్‌కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకన్న, జవ్వాజి శేఖర్, అన్నం నర్సయ్య, గుడిసె మనోజ్, నేరెళ్ల సాయి, సగ్గు రాహుల్, కిరణ్, బిల్లా కృష్ణ, మంత్రి రమేష్ తదితరులున్నారు.

## ఈఎస్‌టిఐసి - 2025 సదస్సుకు డా. పుల్ల సమ్మయ్య ఎంపిక

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన డా. పుల్ల సమ్మయ్య ఇంజనీరింగ్ రంగంలో చేసిన విశేషమైన పరిశోధనలు, సాంకేతిక ఆవిష్కరణలకు గుర్తింపుగా ఈఎస్‌టిఐసి - 2025 అనే ప్రతిష్టాత్మక సదస్సుకు ఎంపికయ్యారు. ఈ సదస్సు నవంబర్ 3 నుండి నవంబర్ 5 వరకు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరగనుంది. డా. సమ్మయ్య సీనియర్ సైన్స్ టెక్నాలజీ లీడర్స్ విభాగంలో ఎంపికయ్యారు. ఇంజనీరింగ్ పరిశోధనలో ఆధునిక పదార్థాలు, కంపోజిట్లు, సాంకేతిక ఆవిష్కరణలలో ఆయన చేసిన అద్భుతమైన కృషికి గాను ఈ గుర్తింపు లభించింది. ఈ ప్రతిష్టాత్మక సదస్సుకు భారత ప్రధానమంత్రి ముఖ్య అతిథిగా హాజరవుతారు. సదస్సులో శాస్త్ర సాంకేతిక రంగంలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం, భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగంలో ఎలా అగ్రస్థానంలో నిలవగలదనే అంశాలపై ప్రసంగించనున్నారు. ఈ సదస్సుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న శాస్త్రవేత్తలు, టెక్నోక్రాట్లు, ఆవిష్కర్తలు పాల్గొననున్నారు.

## బిఎంఎస్ ఘన విజయం

40 ఏళ్ల తరువాత బోణీ
మట్టి కరిచిన ఐ ఎన్ టి యు సి
ప్రశాంతంగా ముగిసిన రామగుండం
ఎన్టీపీసీ గుర్తింపు సంఘ ఎన్నికలు
ఫలితాలు విడుదల

గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామగుండం ఎన్టిపిసి ఉద్యోగుల గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో బిఎంఎస్ ఘన విజయం సాధించింది. గురువారం ఉదయం 6 నుంచి సాయంత్రం మూడున్నర వరకు జరిగిన ఎన్నికల్లో 212 ఓట్లకు గాను 208 ఓట్లు పోలయ్యాయి. బి ఎం ఎస్ 102 ఓట్లు సాధించగా ఐఎన్టియుసికి 94 ఓట్లు వచ్చాయి. కేవలం ఎనిమిది ఓట్ల మెజారిటీతో బి. ఎం. ఎస్ గట్టెక్కింది. ఐదు ఓట్లు మారితే ఫలితం మరోలా ఉండేది. ఎన్నికల్లో పోటీ చేసిన సిఐటియుకు 12 ఓట్లు వచ్చాయి. గతంలో కూడా ఐ ఎన్ టి యు సి 10 ఓట్ల తేడాతో ఓడిపోయింది. గతంలో జరిగిన రెండు ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచిన ఐ ఎన్ టి యు సి ఈసారి చతికిలబడింది. చాప కింద నీరులా బి ఎం ఎస్ అనూహ్య విజయం సాధించి కొత్త చరిత్ర సృష్టించింది. ఎన్టిపిసి రామగుండంలో మొట్టమొదటిసారి 40 ఏళ్ల క్రితం జరిగిన వెరిఫికేషన్ ఎన్నికల్లో కూడా బిఎంఎస్ విజయం సాధించింది. ఆ తర్వాత జరిగిన ప్రతి ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ గెలుపు వరించలేదు. ఐ ఎన్ టి యు సి లో బలమైన నాయకుడు బాబర్ సలీం పాషా ఆధ్వర్యంలో 75!! పైగా ఓట్లు సాధిస్తుందని అందరు భావించారు. కానీ ఉద్యోగులు వారి విభిన్నమైన శైలిని కనబరిచారు. ఇప్పటివరకు వరుసగా మూడోసారి ఏ యూనియన్ గెలవలేదు. అదే సాంప్రదాయం పునరావృత్తమైంది. ఉదయం నుంచి కురిసే వర్షంలో మూడు యూనిట్ల నాయకులు మెయిన్ గేటు వద్ద టెంట్లు వేసుకుని ప్రచారం నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్షం కురుస్తూనే ఉంది. ఫలితాల అనంతరం బి ఎం ఎస్ నాయకులు భాస్కర్ రెడ్డి సాగర్ రాజు రంజిత్ మహేష్ మాట్లాడుతూ ఇది ఉద్యోగుల విజయం అని అన్నారు. కార్మికులు ఇచ్చిన తీర్పును గౌరవించే వారికి అనుకూలంగా పనిచేస్తామని అన్నారు. కార్మికులు ఎవరికి భయపడకుండా చక్కగా ఓటు వేసి తన అభిప్రాయాలను వ్యక్తం చేశారని వారు కొనియాడారు. ఎన్నికల్లో గెలిచిన అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు కందుల సంధ్యారాణి సోమారపు లావణ్య అరుణ్ కుమార్ సింగరేణి బిఎంఎస్ నాయకులు యాదగిరి సత్తయ్య కాంట్రాక్ట్ కార్మిక సంఘ నాయకులు బండారి కనుకయ్య బి ఎం ఎస్ నాయకులు సత్యనారాయణ రెడ్డి పోగుల స్వామి గాండ్ల కొమురయ్య రాములు మేకల రామస్వామి కాంట్రాక్ట్ కార్మిక సంఘ నాయకులు శ్రీనివాస్ పురుషోత్తం రాజు సాదుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు



## నేరాలు-దారుణాలు

### విద్యుదాఘాతంతో మేక మృతి

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని రేషవేణి పోచయ్య కు చెందిన మేక విద్యుత్ షాక్ తో మృతి చెందింది. మేకల మందను మేపటానికి రాపెల్లి రోడ్ లోని పాలగాని రాజయ్య వ్యవసాయ భూమిలో మేకల మంద మేత మేస్తుండగా అకస్మాత్తుగా విద్యుత్ తీగ తెగి మేక ల మందపై పడటంతో విద్యుత్ షాక్ తో ఒక మేక అక్కడికక్కడే మృతిచెందింది. ఇతర మేకలు దూరంగా వెళ్ళటంతో ప్రమాదం తప్పింది.

### యువకుడి బ్యాగ్‌లో గంజాయి

పరారీలో యువకుడు

మానకొండూర్: ప్రభాతవార్త :

మండలంలోని శంషాబాద్ గ్రామంలో ఓ యువకుడు మంగళవారం రాత్రి ఓ మహిళ ఇంటికి వెళ్లడంతో మహిళ భర్త యువకున్ని పట్టుకునే క్రమంలో యువకుడు అతని వద్ద ఉన్న బ్యాగ్ ను వదిలి పరార్ కాగా ఆ యువకుడిని పట్టుకొని దేహ శుద్ధి చేసినట్లు ఆలస్యంగా గురువారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తుల సమాచారం మేరకు..శంషాబాద్ గ్రామానికి ఓ యువకుడు బ్యాగ్ లో గంజాయి ప్యాకెట్ లతో స్వగ్రామానికి చెందిన ఓ మహిళ ఇంటికి వెళ్ళాడు. అదే సమయంలో ఆమె భర్త రావడంతో పరార్ అయ్యేందుకు ప్రయత్నం చేయగా పట్టుకుని దేహశుద్ధి చేసినట్లు సమాచారం. యువకుడు తప్పించుకుని పరార్ అయినట్లు తెలిసింది. యువకుడు వదిలివెళ్లిన బ్యాగ్ లో సుమారు అరకిలో వరకు గంజాయి ప్యాకెట్ లు లభ్యమైనట్లు విశ్వసనీయంగా తెలిసింది. పరార్ అయిన యువకుని బ్యాగ్ లో లభించిన గంజాయి ప్యాకెట్ లు అతడు తీసుకువస్తున్నావేనా? లేక ఎవరైనా బ్యాగ్ లో పెట్టారా అని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో మండల వ్యాప్తంగా చర్చించుకుంటున్నారు.

### జగిత్యాలలో దారుణం

హోటల్ కుక్ చేతిలో వెయిటర్ హత్య

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

ఇద్దరి మధ్యలో జరుగుతున్న గొడవను నిలువరించేందుకు వెళ్లిన హోటల్ వెయిటర్ కుకింగ్ మాస్టర్ చేతిలో దారుణ హత్యకు గురైన ఘటన జగిత్యాలలో చోటుచేసుకుంది. జగిత్యాల పట్టణ శివారు లోని ఓ దాబాలో వంట మాస్టర్ గా పనిచేస్తున్న నేపాల్ కు చెందిన చరణ్ దీప్ సింగ్ హోటల్ లో పనిచేసే మరో వ్యక్తితో గొడవపడుతున్నాడు. గొడవను గమనించిన వెయిటర్ వంగ శ్రీనివాస్ (44) ఇరువురికి గొడవను ఆపేందుకు ప్రయత్నం చేస్తుండగా, కోపంతో ఊగిపోయిన వంట మాస్టర్ చరణ్ దీప్ సింగ్ బీరు బాటిల్‌తో శ్రీనివాస్ తలపై బాధడంతో శ్రీనివాస్ అక్కడిక్కడే మృతి చెందినట్లు మృతి చెందాడు. హోటల్ నిర్వాహకులతో సమాచారం అందుకున్న జగిత్యాల టౌన్ పిఎస్ పోలీసులు శవ పంచనామా అనంతరం మృతదేహాన్ని జగిత్యాల జిజిహెచ్ మార్చురీకి తరలించారు. కాగా ఘటనపై జగిత్యాల టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే ఇటీవల ఆటో కిరాయి విషయంలో బీహార్ కు చెందిన వలస కూలీల చేతిలో ఆటో డ్రైవర్ హత్యకు గురికాగా, 20 రోజులు కూడా గడవకు ముందే నేపాల్ కు చెందిన వంట మాస్టర్ చేతిలో వెయిటర్ హత్యకు గురైన ఘటన స్థానికంగా కలకలం రేపింది.

## ఘనంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి

గోదావరిఖని, ప్రభాతవార్త:

భారతీయ జనతా దళ్ వ్యవస్థాపక అధ్యక్షుడు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోదావరిఖనిలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా నాయకురాలు సొమారపు లావణ్య దీన్ దయాల్ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుల సుల్వ లక్ష్మి నరసయ్య, మహావాది రామన్న, సొమారపు అరుణ్ కుమార్, సీతకారి చంద్రశేఖర్, సునీల్, ఆరె మధు, రాజమల్లు, శ్రవణ్, కుమారస్వామి, బూడిద సతీష్, రమేష్, మేడి రాజు తదితరులున్నారు. అదేవిధంగా అంతర్గాం మండలంలో బిజెపి మండల అధ్యక్షుడు బోడకుంట సుభాష్ ఆధ్వర్యంలో గోలివాడ గ్రామంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొల్లూరి లక్ష్మణ్, బాలసాని సత్యం గౌడ్, మాడ ప్రభాకర్ రెడ్డి, బొబ్బిలి రాము గౌడ్, తోటడి శ్రీనివాస్, దర్ని రవీందర్, దుంపేటి రాజు, తీగుట్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# త్రిశక్తి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణంలోని గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి ఆధ్వర్యంలో త్రిశక్తి ఆలయంలో దుర్గా శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ లు మాట్లాడుతూ త్రిశక్తి మాత ఆలయంలో దుర్గా దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ప్రతి రోజు అమ్మవారికి మహిళలు కుంకుమార్చనలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి రోజు చండీ హవనం, శుక్రవారం రోజున బోనాల పండుగ, శనివారం లక్ష గాజుల అర్చన, సోమవారం రోజున సరస్వతి పూజ సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసం, మంగళవారం రోజున దుర్గాష్టమి సందర్భంగా చండి హవనం, అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, సహాయ కార్య దర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారి అడువాల ప్రభాకర్ పాల్గొన్నారు.



## హంస, గజ వాహనాలపై ఊరేగిన శ్రీవారు

**కోరుట్ల, ప్రభాతవార్త :**

దసరా బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోనీ శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శ్రీవారు హంస వాహనం, స్థానిక ఆదర్శనగర్లోని అష్టలక్ష్మి దేవాలయంలో స్వామివారు గజ వాహనాలపై ఊరేగారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు చేపట్టారు. స్వామి వారు ఆయా వాహనాలపై పురవీధుల గుండా ఊరేగగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర ఆలయ అర్చకులు, బీర్నంది నరసింహాచారి, ఆలయ ఈవో విక్రం, ఆలయ చైర్మన్ ఎతిరాజం నరసయ్య, ధర్మకర్తలు శ్రీనివాస్, దివాకర్, గంగాధర్, రాములు, విజయ్, పద్మ, శ్రీ అష్టలక్ష్మి ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్, ఎలిశెట్టి భూమారెడ్డి, ఆలయ ప్రధానార్చకులు ఇందుర్తి మధుసూదనాచారి, శ్రీ పేరంబదూరి శ్రీనివాసచారి, యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు, శ్రీనివాసాచార్యులు, భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు క్రీడాకారిణి ఎంపిక

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

ఈ నెల 18 వ తేదీన ఉమ్మడి కరీంనగర్ జిల్లా తైక్వాండో సెలక్షన్స్ జగిత్యాల జిల్లా పొన్నాల గార్డెన్స్ లో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్ నుండి అండర్ 19 సి హెచ్ శ్రీనిధి (59 కేజీల) బంగారు పతకం సాధించి రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ తైక్వాండో పోటీలకు ఎంపికైనట్లు కోచ్ బుర్ర మానస ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వీరిని కరీంనగర్ రూరల్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ విజయకుమార్ అభినం దించారు. వీరు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని కోరారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్, అధ్యాపక బృందం క్రీడాకారిణి శ్రీనిధిని అభినందించారు.



## పండుగ పూట పస్తులేనా.. 9 నెలలుగా పెండింగ్ బకాయిలు చెల్లించని కాంగ్రెస్ ప్రభుత్వం

**కార్మికులపై ఒత్తిడి పెంచితే రాష్ట్రవ్యాప్తంగా మెరుపు సమ్మె**

**తెలంగాణ మధ్యాహ్న భోజన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**


రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మధ్యాహ్న భోజన కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం పండగ పూట పస్తులే ఉంచే విధంగా వ్యవహరిస్తుందని ఏఐటియుసి అనుబంధ తెలంగాణ మధ్యాహ్న భోజన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్ మండిపడ్డారు. గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మండల విద్యాధికారి కార్యాలయం ముందు భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఏఐటియుసి ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా చేపట్టారు. అనంతరం సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యాశాఖ అధికారికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా అప్పులు తెచ్చి మరి మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పెట్టిన పెట్టుబడి అడిగితే రాష్ట్ర ప్రభుత్వం గత 9 నెలల నుండి రేపు మాపు అంటూ కాలం వెళ్లదీస్తుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మధ్యాహ్న భోజన కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మధ్యాహ్న భోజన కార్మికులకు 10వేల రూపాయల వేతనాలు ఇస్తామని నమ్మబలికి నేటికి 20 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలను విస్మరించారని అన్నారు. అంతేకాకుండా పలుమార్లు నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ అధికారులు ప్రజాప్రతినిధులు త్వరలోనే సమస్యలు పరిష్కారిస్తామంటూ హామీలు ఇచ్చి నెరవేర్చలేదన్నారు. దీంతో గత తొమ్మిది నెలలుగా విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని అప్పులు చేసి మరి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని, తెచ్చిన అప్పులను తీర్చడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్లో కోడి గుడ్డు 7 రూపాయలుంటే ప్రస్తుతం ప్రభుత్వం 6 రూపాయలే చెల్లిస్తుందని అన్నారు. దీంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు రాగి జావా ఉచితంగా అందజేయాలని, కార్మికులపై ఒత్తిడి తెస్తూ భయభ్రాంతులకు గురి చేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజనాన్ని స్తంభింపజేస్తామని, అవసరమైతే మెరుపు సమ్మెలోకి దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి వరలక్ష్మి, సిరిశెట్టి తిరుమల, మేకల యశోద, కల్వల పద్మ తదితరులున్నారు.






## విద్యార్థిని కొట్టిన ఉపాధ్యాయునికి షోకాస్ నోటీసు

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER :: JAGTIAL
Present: Sri K.Ramu., M.A., B.Ed.,

SHOW-CAUSE NOTICE

No.2309/A2/2025 Dated:24.09.2025

Sub: School Education – An adverse news published with a caption "Vidyarthini kottina Upadhayayudu" against Sri Mohammad Imam, SA(Maths), ZPHS Katlakunta, Mdl Medipally, Dist Jagtial- Show Cause Notice - issued – Reg.

Ref: News Published in Vartha and Praja Jyothi on 23.09.2025

******

An adverse news published with a caption "Vidyarthini kottina Upadhayayudu" against Mohammad Imam, SA(Maths), ZPHS Katlakunta, Mdl Medipally, Dist Jagtial alleging that he misbehaving with children, he is beating the class student and creating disturbance in the school administration which violates the CCA conduct rules 1964.

In view of the above, Sri Mohammad Imam, SA(Maths), ZPHS Katlakunta, Mdl Medipally, Dist Jagtial is directed to Show Cause as to why disciplinary action should not be initiated against him for his misconduct also negligence in discharging duties. His explanation should reach the undersigned within (03) days from the date of receipt of these orders, otherwise it will be construed that there is no explanation to be offered from his end and suitable disciplinary action will be initiated against him as per CCA rules 1991.

Sd/- K.Ramu,
District Educational Officer (FAC)
Jagtial

To
Mohammad Imam, SA(Maths), ZPHS Katlakunta, Mdl Medipally, Dist Jagtial through the Headmaster ZPHS Katlakunta, Mdl Medipally
Copy to the Headmaster ZPHS Katlakunta, Mdl Medipally.

//t.c.f.b.o//

SUPERINTENDENT

మేడిపల్లి మండలంలోని కట్లకుంట గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మహమ్మద్ ఇమామ్ విద్యార్థిని కొట్టగా, ఈ విషయమై వార్త దినపత్రికలో "విద్యార్థిని కొట్టిన ఉపాధ్యాయుడు" అనే శీర్షికన వార్త ప్రచురితమైంది. ఈ వార్తకు స్పందించిన జిల్లా విద్యాధికారి రాము కట్లకుంట జడ్పీహెచ్ఎస్ గణిత ఉపాధ్యాయుడు మహమ్మద్ ఇమామ్ కు షోకాస్ నోటీస్ జారీ చేసి, మూడు రోజుల్లో సమాధానం ఇవ్వాలని తెలిపారు. హోం వర్క్ చేయలేదనే నెపంతో విద్యార్థిని కొట్టిన ఉపాధ్యాయునిపై జిల్లా విద్యాధికారి ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, నిజానిజాలు తెలుసుకొని చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**

కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన



కుటుంబ సభ్యులను కోరుట్ల మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పరామర్శించారు. కల్లూరు గ్రామానికి చెందిన చిట్నేని యశోదమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య, పార్టీ నాయకులు గంగాపోచాలు, పుల్లూరు నర్సయ్య తదితరులున్నారు.

## ఏటిసి సెంటర్ను సందర్శించిన రామగుండం ఎమ్మెల్యే

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

రామగుండం ఏటిసి సెంటర్ను ఎమ్మెల్యే గురువారం సందర్శించారు. సిఎం రేవంత్ రెడ్డి ఏటిసి సెంటర్లను ప్రారంభించనున్న నేపథ్యంలో ఎమ్మెల్యే ఏటిసి సెంటర్ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామగుండం ప్రాంతానికి ఈ ఏటిసి సెంటర్ ఎంతో మేలు చేస్తుందని, భవిష్యత్తులో ఈ సెంటర్ ద్వారా మరిన్ని సదుపాయాలు కల్పించేలా అభివృద్ధి పనులు చేపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.



# ప్రతి మహిళకు వైద్య పరీక్షలు చేయాలి

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

చందుర్తి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:



స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ కింద జిల్లాలోని ప్రతి మహిళకు వైద్య పరీక్షలు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఈ నెల 17 వ తేదీ నుంచి వచ్చే నెల 2 వ తేదీ వరకు కొనసాగనున్న ..స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో లో భాగంగా చందుర్తి మండలం మూడపల్లి పల్లె దవాఖానలో గురువారం మహిళలకు వైద్య శిబిరం నిర్వహించగా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మహిళలకు వివిధ పరీక్షలు చేస్తుండగా ఆరా తీశారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ప్రతి రోజూ ప్రత్యేక వైద్య నిపుణులు ఆసుపత్రుల్లో అన్ని ఆరోగ్య పరీక్షలు చేస్తారని తెలిపారు. మహిళల్లో ఎక్కువగా కనిపించే రక్తహీనత దయాబెటిస్, రక్తపోటు సమస్యలపై ప్రత్యేక పరీక్షలు సలహాలు అందించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం అనే కార్యక్రమం కింద ప్రత్యేక వైద్య నిపుణులతో కంటి పరీక్షలు, చెవి. ముక్కు. గొంతు, రక్తపోటు, దయాబెటిస్, దంత పరీక్షలు, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, టీబీ పరీక్షలు చేస్తారని, సికిల్ సెల్ ఎనీమియా, మాతా శిశు సంరక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి కొరకు వంట నూనెలను తగ్గించడం ద్వారా ఊబకాయాన్ని తగ్గించడం, రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహారం గురించి మహిళలకు అవగాహన కల్పిస్తారని వివరించారు. రక్తహీనత ఉన్న గర్భిణులు, బాలింతల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వారికి కావలసిన మందులు, పౌష్టికాహారం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించాలని ఆదేశించారు. మహిళలు శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈశిబిరంలో వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దీన్ దయాల్ జయంతి వేడుకలు

ప్రభాత వార్త కొనరావుపేట:




కొనరావుపేట మండల బిజెపి ఆధ్వర్యంలో దీన్ దయాల్ జయంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా దీన్ దయాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం మాట్లాడుతూ ఆయన ఆర్ఎస్ఎస్ అధ్యక్షుడిగా భారతీయ జనతా సంఘ ఉపాధ్యక్షుడిగా ఉంటూ శ్యామ్ ప్రకాశ్ ముఖర్జీ మరణం అనంతరం ఆపద సమయంలో పార్టీ అధ్యక్షుడిగా సేవలు అందించి భారతదేశానికి బిజెపిసేవలందించేందుకు పునాదులు వేశారని గుర్తు చేస్తూ వారి అడుగుజాడల్లో యువత నడుచుకోవాలని సూచించారు ఉపాధ్యాయునిగా పండిట్ గా తను చేసిన సేవలు మరువలేని అని పుట్టుక దేశానికి గర్వ కారణమని గుర్తు చేశారు కార్యక్రమంలో జిల్లా నాయకులు గొట్టె రామచంద్రం .జింక వెంకటి. ముష్ణం శ్రీనివాస్ గౌడ్. చింతల పార్శారములు. దుర్గం తిరుపతి. కదార్ల వికాస్. కసర్ల మల్లేశం. బెండ శ్రీనివాస్. బోయిని నర్సయ్య. పొన్నం మహేష్ .లంబ వేణు, అంకమల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్‌ను విధుల నుండి తొలగించాలి

ఎబివిపి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్

అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న గోదావరిఖని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రసూనన్ను విధుల నుండి తొలగించాలని ఎబివిపి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ డిమాండ్ చేశారు. ల్యాబ్ ఫీజు, యూనిఫాం ఫీజు, పుస్తకాల ఫీజు పేరుతో విద్యార్థుల నుంచి అక్రమంగా వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. ప్రిన్సిపల్ ప్రసూనన్ను విధుల నుంచి తొలగించాలని గురువారం ఎబివిపి ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి తమకు ఎలాంటి నిధులు రావడం లేదని, అందుకే విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొనడం పట్ల తీవ్ర అభ్యంతరం తెలిపారు. డబ్బులు చెల్లిస్తేనే విద్యార్థులకు పరీక్షల్లో ఉత్తీర్ణత మార్కులు వేస్తామని, లేదంటే ఫెయిల్ చేసి జీవితం నాశనం చేస్తామని విద్యార్థులను బెదిరిస్తున్నారని రాజశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ ఫర్ డెవలప్మెంటు రాష్ట్ర కోకన్వీనర్ మారం సందీప్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజయ్, నాయకులు అరవింద్, విగ్నేష్ తదితరులున్నారు.

# బిఎంఎస్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

గోదావరిఖని, ప్రభాతవార్త:




భారతీ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) పెద్దపల్లి జిల్లా నూతన కమిటీ ఎన్నికయ్యింది. బుధవారం గోదావరిఖనిలో బిఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కలాల్ శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా బొమ్మనవేని చంద్రమౌళి, కార్యదర్శిగా సాయవేని సతీష్, కోశాధికారి చల్లా సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు వై.రాజు, బండారి శ్యాం సుందర్, మనోహర్, సహాయ కార్యదర్శులుగా మీనుగు సంతోష్, అవుల సతీష్, జలేందర్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో సంఘటన కార్యదర్శి రామ్మోహన్, ఎబికెఎంఎస్ ఆడిటర్ మంద రమాకాంత్ తదితరులున్నారు.

# గ్రేడ్ త్రీ క్లర్కులుగా నియమించేందుకు అంగీకారం

డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో ఒప్పందం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణిలో గని ప్రమాదంలో మరణించిన కార్మికుల పిల్లలకు గ్రేడ్ త్రీ క్లర్కులుగా నియమించేందుకు యాజమాన్యం అంగీకరించిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని రీజినల్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో యాజమాన్యంతో గుర్తింపు సంఘం ఏఐటియుసికి మధ్య ఒప్పందం జరిగిందని, దీంతో సంతకాలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఎవరైనా ఉద్యోగి ఈ మధ్యకాలంలో మైన్ యాక్సిడెంట్‌కు గురై చనిపోయిన వారి వారసులకు జనరల్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఇచ్చినట్లయితే వారందరూ కూడా ఈ ఒప్పందం ప్రకారం సూటబుల్ ఎంప్లాయ్మెంట్ నాన్ టెక్నికల్ వారందరికీ గ్రేడ్ 3 క్లర్క్ (మినిస్టీయల్ స్టాఫ్) ఉద్యోగం కల్పించబడు తుందని ఆయన పేర్కొన్నారు. సింగరేణిలో అర్హులు ఎవరైనా ఉన్నచో ఈ ఒప్పందం ప్రకారం సర్కులర్ జారీ కాగానే దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో యాజమాన్య ప్రతినిధులతో పాటు ఏఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, కందికట్ల వీర భద్రం, ముస్కే సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై సమీక్షించిన రామగుండం ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే గురువారం సమీక్షి ంచారు. గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పంచాయతీ రాజ్‌రాజ్, ఆర్అండ్‌బి, మున్సిపల్ అధికారులు, డిఇ, ఎఇలతో చర్చించారు. రామగుండం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి కావాలని సూచించారు. ప్రజలకు తక్షణ అవసరమైన మౌలిక సదుపాయాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అభివృద్ధి పనులలో ఎలాంటి నిరక్ష ్యం జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులున్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖనిలోని జవహర్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో ముందస్తు బతుకమ్మ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు పేర్చిన బతుకమ్మలతో ఆడి పాడారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ బతుకమ్మ.. ప్రకృతిని పూజించే గొప్ప పండుగని, అందరి బతుకును, బాగును కోరుకుంటు జీవకోటి మనుగడ ప్రకృతిపై ఆధారపడి తరుణాన కన్నతల్లిగా భావించి పూలతో పూజిస్తుండడం అనాదిగా వస్తున్న సంప్రదాయమని అన్నారు. సమాజం, సాంకేతికత, ఆధునికత మేళవి దూసుకెళ్తున్న ప్రస్తుత తరుణంలో నాటి సంప్రదాయం, సంస్కృతికి నేటి తరం పెద్దపీట వేస్తుండటం విశేషమన్నారు. పది రోజ పాటు ఆనందోత్సాహాల మధ్య వేడుకలు కొనసాగుతాయన్నారు. చిన్నారులకు తెలంగాణ సాంప్రదాయాన్ని ఈ విధంగా పరిచయం చేయడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ముంజం రమాదేవితోపాటు చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పట్టభద్రులైన వారసులకు క్లరికల్ గ్రేడ్3 పోస్టులు

గని ప్రమాద ఘటనల్లో కారుణ్య నియామకాలు

డిప్యూటీ సీఎల్సీ సమక్షంలో గుర్తింపు కార్మిక సంఘం

సింగరేణి యాజమాన్యం ఒప్పందం

గోదావరిఖని ,ప్రభాతవార్త:



గని ప్రమాదాల్లో మరణించిన ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియామకాల్లో పట్టభద్రులైన అభ్యర్థులకు క్లరికల్ గ్రేడ్3 పోస్టులను ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించింది. ఈ విషయంపై గురువారం హైదరాబాద్ విద్యానగర్ లోని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కు, సింగరేణి యాజమాన్యానికి మధ్య ఒక ఒప్పందం కుదిరింది.

# అభివృద్ధిపై సమీక్షించిన రామగుండం ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే గురువారం సమీక్షి ంచారు. గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పంచాయతీ రాజ్‌రాజ్, ఆర్అండ్‌బి, మున్సిపల్ అధికారులు, డిఇ, ఎఇలతో చర్చించారు. రామగుండం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి కావాలని సూచించారు. ప్రజలకు తక్షణ అవసరమైన మౌలిక సదుపాయాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అభివృద్ధి పనులలో ఎలాంటి నిరక్ష ్యం జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులున్నారు.

# చక్కర కర్మాగార సమావేశానికి రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలి

-పట్టణ శివారు ఎస్విఎస్ ఫంక్షన్ హాల్‌కు సమావేశం మార్పు
-రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువాడి కృష్ణారావు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:





నియోజకవర్గంలోని మల్లాపూర్ మండలం ముత్యంపేట నిజాం చక్కెర కర్మాగారం పునః ప్రారంభంలో భాగంగా నేడు జరిగే సమావేశం భారీ వర్షాల నేపథ్యంలో మెటుపల్లి పట్టణ శివారులో ఎస్వీఎస్ ఫంక్షన్ హాల్ కు మార్చినట్లు,ఇట్టి సమావేశానికి రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.ఈకార్యక్రమంలో భాగంగా సమావేశ స్థలాన్ని,ముత్యంపేట చక్కెర కర్మాగారాన్ని ఆర్డీవో శ్రీనివాస్,డిఎస్పీ రాములు లతో కలిసి గురువారం జువ్వాడి కృష్ణారావు సందర్శించారు.కాగా ఇట్టి చెరుకు రైతుల సమావేశానికి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,వేములవాడ శాసనసభ్యుడు,రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,రాష్ట్ర వ్యవసాయ శాఖ చెరకు అభివృద్ధి మండలి,పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శులతో పాటు,మాజీ మంత్రి జీవన్ రెడ్డి,కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వడి నర్సింగరావు,ఎమ్మెల్యేలు తదితరులు సమావేశానికి వస్తున్నారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు తెలిపారు.అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ.. ఇట్టి కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో హాజరుకావాలని,చక్కర ఫ్యాక్టరీ మళ్ళీ ప్రారంభానికి అవసరమైన చెరకును ఈప్రాంతంలో నాటుతామని రైతులు ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు.రైతులకు అన్ని విధాల కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఫ్యాక్టరీ ప్రారంభమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని జువ్వడి కృష్ణారావు అన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బిజ్జారపు శ్రీనివాస్,మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇట్టేడి నారాయణరెడ్డి,మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు జలపతి రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి,మెటుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం,కోరుట్ల పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నయీమ్, నాయకులు అంతడుపుల నర్సయ్య,షేక్ మొహమ్మద్,సిరిపురం రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా పశు వైద్య అధికారికి సన్మానం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారిగా పదోన్నతిపై బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ బి.ప్రకాశ్ ను జగిత్యాల జిల్లా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ సభ్యులు గురువారం జిల్లా శాఖ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు.ఈసందర్భంగా జిల్లా పశువైద్యాధికారి ప్రకాశ్ మాట్లాడుతూ.. పశువైద్య సిబ్బంది పాడి రైతులకు,ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.ఇంతవరకు ఇక్కడ విధులు నిర్వర్తించిన డాక్టర్ కే వేణుగోపాల్ రావుకు జిల్లా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ సభ్యులు వీడ్కోలు సన్మానం చేసి..ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్, జనరల్ సెక్రెటరీ డాక్టర్ జి అశోక్,వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ డి హిమజ,జాయింట్ సెక్రెటరీ డాక్టర్ ఎస్ రాకేష్,జిల్లా పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి నరేష్,జిల్లాలోని వివిధ మండలాల పశు వైద్యాధికారులు సంతోష్,రవీందర్, తిరుపతి,దివ్యశ్రీ,వేణుగోపాల్, మనోజ్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దుర్గమ్మకు ఘనంగా తేనెతో అభిషేకం

మెట్‌పల్లి టౌన్,ప్రభాతవార్త:

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక వాసవి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పురోహితులు భాస్కర శర్మ బాలకృష్ణ శర్మ ఆధ్వర్యంలో గురువారం నవరాత్రి ఉత్సవాలు ఆర్యవైశ్య సంఘము అధ్యక్షులు రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు నాలుగవ రోజు అమ్మ వారి ఉత్సవ విగ్రహానికి తేనేతో అభిషేకం నిర్వహించారు అనం తరం పంచామృతాభిషేకం అష్టోత్తర శతనామావళి కలషా పూజ ,వివిధ రకాల కూరగాయలతో అమ్మవారిని అలంకరించారు. కార్యక్రమాలు నిర్వహిం చారు ఇట్టి కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి లక్ష్మీ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో భక్తులు మహిళలు పాల్గొన్నారు.





## బిజెపి ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు


మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త:



బిజెపి ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ..అంత్యోదయ,ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త, సంఘ సంస్కర్త, అర్థశాస్త్రవేత్త, రాజకీయ నాయకులు, భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన సమర్థులు, నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహానుభావుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని కొనియాడారు జయంతి సందర్భంగా వారికి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధోనికెల నవీన్,పట్టణ ప్రధాన కార్యదర్శిలు సుంకేటి విజయ్, కుడుకల రఘు, జంగుల అనిల్, బొడ్ల ఆనంద్, కొయ్యల లక్ష్మణ్, కలాలి రాజారెడ్డి, గుంటుక హనుమాన్లు, మద్దెల లావణ్య , భోగ దత్తు, పాంపటి ఆనంద్, తల్లోజి భాస్కర్, అరిగెల రాకేష్, బోడ్ల గౌతం, జెట్టి రూపేష్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



జాతీయ స్థాయిలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు మై భారత్ పోర్టల్ లో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (సిఏజి) సూచనల మేరకు ఆడిట్ డే సందర్భంగా విద్యార్థులకు జాతీయ స్థాయిలో నాలుగవ వ్యాస రచన పోటీలను నిర్వహిస్తున్నట్లు మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య గురువారం రోజున విలేకరులకు పంపిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు ఇంగ్లీష్, హిందీ భాషలలో నిర్వహిస్తారని, విజేతలకు మొదటి బహుమతి రూ.50 వేలు,రెండవ బహుమతి రూ.40 వేలు రూపాయలు,మూడవ బహుమతి 30 వేల రూపాయలను ఆ శాఖ పంపిణీ చేస్తుందని ఆయన వివరించారు. కళాశాల విద్యా కమీషనర్ (సీ సీ ఈ) శ్రీ దేవసేన జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మై భారత్ పోర్టల్ లో 1500 పదాలకు మించి వ్యాసం ఉండ కూడదని,ఈ పోటీలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య పంపిన ప్రకటనలో పిలుపునిచ్చారు.

# మెట్‌పల్లి వార్త



## డీఎస్పీగా ఎంపికైన యువకుడికి సన్మానం

మెట్ పల్లి,ప్రభాతవార్త:





గ్రూప్1 లో సత్తా చాటి జైళ్ళ శాఖలో డిఎస్పీగా ఎంపికైన కోరుట్ల పట్టణ స్వర్ణకార కుటుంబానికి చెందిన దురిశెట్టి సత్యనారాయణ జమున ల కుమారుడు దురిశెట్టి విజయ్‌కుమార్‌ను పట్టణంలో గురువారం స్వర్ణ కారులు వేర్వేరుగా శాలువాతో సత్కరించారు.ఈకార్యక్రమంలో స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి తోగిటి విద్యాసాగర్,సిల్వర్ జ్యువెలరీ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు తొగిటి రమేష్ ఉపాధ్యక్షుడు బిజ్జారపు రఘునాథ్,ప్రధాన కార్యదర్శి కోటగిరి తిరుమల్,నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి, ఇల్లెందుల శ్రీనివాస్,దురిశెట్టి సత్యనారాయణ,కలికోట లక్ష్మణ్,మల్యాల శేఖర్,తోగిటి భూపాల్,అరిగెల సత్యనారాయణ,సురేందర్, రవి,శీను,రామకృష్ణ,అలాగే వెండి బంగారు వర్తక సంఘం మాజీ అధ్యక్షులు నాంపల్లి విద్యాసాగర్,అందె అంజయ్య,నాయకులు బాజోజిశ్రీనివాస్, బిజ్జారపు భూమేశ్వర్,ఇల్లెందుల తిరుమల్ వెండి బంగారు వర్తక సంగం ప్రధాన కార్యదర్శి తిప్పర్తి వెంకటేష్,కోశాధికారి ఇల్లెందుల ఉదయ్,నాంపల్లి వేణు, మండలోజు సంజీవ్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించండి

లక్కీడ్రాలో బహుమతి పొందండి

జగిత్యాల డి. ఎం. కల్పన

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో ప్రయాణించండి లక్కీ డ్రా లో బహుమతి లను పొందాలని జగిత్యాల ఆర్టిసి డి.ఎం. కల్పన కోరారు.

## కొనరావుపేటలో ఓటు చోరీ అవగాహన

ప్రభాతవార్త కొనరావుపేట:



కోనరావుపేట మండల కేంద్రంలోని బూత్ నంబర్లు 237, 239లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో వోట్ చోరీ నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడంలో ప్రతి ఓటు విలువైనదని, వోట్లు దొంగిలించే చర్యలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు సురేందర్ రెడ్డి, నిత్యానందం, సందీప్, సృజన్, జెలంధర్, శ్రీనివాస్, జనార్ధన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దీన్ దయాల్ జయంతి వేడుకలు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి ఘనంగా నిర్వహించారు. గురువారం పండిట్ దీన్ దయాల్ జయంతి సందర్భంగా చిత్రపటానికి జిల్లా అధ్యక్షులు గోపి పూలమాల వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 25న పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని, ఆయన జీవితం మరియు వారసత్వాన్ని గుర్తు చేసుకోవడానికి అంత్యోదయ దివస్ జరుపుకోవడం జరుగుతుందన్నారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. 1942 నుండి శిశిశ లో పూర్తి సమయం పని చేయడానికి తనను తాను అంకితం చేసుకున్నాడన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విశేష సేవలందించగా, భారతీయ జనసంఘ్ పార్టీకి అధ్యక్షుడిగా పని చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ , రాష్ట్ర నాయకులు



లింగంపల్లి శంకర్ , స్టేట్ కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు , ఉపాధ్యక్షురాలు బర్కం లక్ష్మి , జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి , జిల్లా అధికార ప్రతినిధి బర్కం నవీన్ , జిల్లా కోశాధికారి ఆసాని రామలింగారెడ్డి , ఆఫీస్ సెక్రటరీ బాగన్న , జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ జూకంటి అఖిల్ జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి రాజు , సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ ,సక్రియ కార్యకర్త రేగుల సంతోష్ బాబు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .




## పోషణ్ అభియాన్ ఉత్సవాలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త**



:గంభీరావుపేట మండలం గజ సింగవరం, రాజేశ్వరరావు నగర్ కాలనీలో గురువారము పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. గర్భవతులు, బాలింతలు, ఐదు ఏండ్ల లోపు పిల్లల తల్లులకు పౌష్టికాహారం ప్రాముఖ్యతను వివరించారు. పౌష్టికాహార లోపం మూలంగా పిల్లల పెరుగుదల మందగిస్తుందని, సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా తక్కువ బరువుతో పిల్లలు పుట్టడాన్ని నివారించవచ్చని సూచించారు. పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని తద్వారా ఆరోగ్యవంతంగా ఉంటారని వివరించారు. అనంతరం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మంగ, సిద్దేశ్వరి లతోపాటు ఆయాలు పిల్లల వారి తల్లులు పాల్గొన్నారు.

## కోసా కు కడసారి కన్నీటి వీడ్కోలు

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త..**

మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు కడారి సత్యనారాయణ రెడ్డి మరణంతో రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం గోపాలరావు పల్లెలో విషాదం నెలకొంది. కడారి సత్యనారాయణ రెడ్డి మృతదేహం గురువారం స్వగ్రామం చేరింది. పలు పార్టీల, ప్రజాసంఘాలు నాయకులు కడారి స్వగ్రామం లో నివాళులు అర్పించారు. కాగా ఇవాళ ఆయన అంత్యక్రియలు ముగిసాయి. 40 సంవత్సరాలకు పైగా కనపడకుండా పోయిన కోస విగత జీవిగా రావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు. సిపిఐ, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు సత్యనారాయణ రెడ్డి కి నివాళులు అర్పించి ఆయన ప్రజల కోసం చేసిన త్యాగాన్ని కొనియాడారు. ప్రజా కళాకారుల విప్లవ పాటలు గోపాల్ రావు పల్లెలో మారుమోగాయి. ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం చేసిన హత్యాకాండ అని బూటకపు ఎన్కౌంటర్ లో సత్యనారాయణ రెడ్డిని చిత్రహింసలు చేసి కాల్చి చంపారని ఆరోపించారు. ముమ్మాటికి ఇది ప్రభుత్వం చేసిన హత్య అన్నారు. అంచలంచెలుగా ప్రజా పోరాటాలలో నాలుగు దశాబ్దాలుగా ప్రజా



ఉద్యమాలలో పనిచేస్తు మావోయిస్టు కేంద్ర పార్టీ స్థాయికి ఎదిగారని అన్నారు. ద్రోహుల సమాచారంతో కామ్రేడ్ కడారి సత్యనారాయణరెడ్డి తోపాటు మరో కేంద్ర కమిటీ సభ్యులు రాజు ను చత్తీస్గఢ్ నారాయణపూర్ జిల్లా అబూజ్ మడ్ సరిహద్దుల్లో బూటకపు ఎన్కౌంటర్ లో కాల్చి చంపారని ఆరోపించారు. విప్లవ అభిమాను లు కడసారి కన్నీళ్ళతో జోహార్లు అర్పించారు. గ్రామస్తులు కడారి కి పూర్వం గ్రామంతో ఉన్న సంబంధాలను గుర్తు చేసుకుని కంటతడి పెట్టారు. గోపాల్ రావు పల్లి గ్రామం ఎర్రజెండాలతో రెపరెపలాడింది. ప్రజా కళామండలి కళాకారులు విప్లవ గీతాలు ఆలాపించి కడారి కి జోహార్లు అర్పించారు. అంతిమయాత్రకు ప్రజలు భారీగా తరలివచ్చి కడసారి వీడ్కోలు పలికారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు..

## పండిత్ దీన్ దయాల్ జయంతి

గంభీరావుపేట, ప్రభాతవార్త: పార్టీ ఆదేశాల మేరకు గంభీరావుపేట మండల కేంద్రంలో గురువారం పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి నిర్వహించారు. మండల బిజెపి అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాళ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దీన్ దయాల్ ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తారని కొనియాడుతూ, ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, నాగరాజు గౌడ్, సర్వోత్తమ్, డాక్టర్ సత్యనారాయణ, కో కన్వీనర్ శ్రీనివాస్ చారి, దేవేందర్ యాదవ్, శ్రీనివాస్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు



## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**




మండలములోని గాలిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు పావని తెలిపారు. హర్షవర్ధన్, అఖిల్, అన్విత, సంజన ఎంపికైనట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా రహీంఖాన్ పేట ఆదర్శ పాఠశాల విద్యార్థులు కర్ర శ్రీనిజ, నిత్య, వైష్ణవి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ గంగాధర్ తెలిపారు. వారుతెలిపారు. ఈ కార్యక్రమం లోవ్యాయామ ఉపాధ్యాయులు సాన బాబు, మామిడి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పండిత్ దీన్ దయాల్ జయంతి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండల కేంద్రములో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని బిజెపి నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి లో ముందుగా చిత్ర పటానికి పూల మాల వేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు బత్తిని సాయి గౌడ్, జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్, అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామి, మాజీ మండల అధ్యక్షులు నాగసముద్రల సంతోష్, మండల ఉపాధ్యక్షులు చిమ్మనగొట్టు శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు మిట్టపల్లి మధు, పినికాశి అనిల్, కనకయ్య, శేఖర్ పాల్గొన్నారు.

## డీపీఆర్ఓ సస్పెన్షన్ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :రాజన్న సిరిసిల్ల జిల్లా పౌర సంబంధాల అధికారి డీపీఆర్ఓ శ్రీధర్ ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా అధికారుల మిత్రుల సంఘం వాట్సాప్ గ్రూప్ నందు ఓ కార్టూన్ డీపీఆర్ఓ షేర్ చేసిన విషయమై ప్రస్తావిస్తూ కలెక్టర్ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.

## రహీంఖాన్ పేటలో వైద్య శిబిరం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోని రహీంఖాన్ పేటలో గురువారం ప్రజా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరములో వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులు సోనిమా ట్లాడుతూ శిబిరాల వాళ్ళ మహిళలకు మరింత ఆరోగ్య రక్షణ పెరుగుతుందన్నారు. అవసరమున్నా మహిళలకు పరీక్షలు నిర్వహించారు. మందులు అందించారు. ఈ కార్యక్రమంలో నవనీత, సంధ్య, వెంకట రమణ, స్వరూప, ఎల్లవ్వ, తార, పద్మ, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## మండలంలో అభివృద్ధి అంతంత మాత్రమే

**ఇల్లంతకుంట, ప్రభాతవాప్రేరుకు**



పెద్ద మండలం కాని అభివృద్ధికి ఆమడ దూరమని సామాజిక ఉద్యమకారుడు సావనపెల్లి రాకేష్ పేర్కొన్నారు. గురువారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప మండలం అభివృద్ధి చెందడం లేదన్నారు. అధికార పార్టీ నాయకులు వ్యక్తిగత స్వార్ధ రాజకీయాలకు బానిసలుగా మారుతూ ప్రజా సమస్యలను విస్మరించడము తగదన్నారు. రానున్న రోజుల్లో స్వార్ధ రాజకీయ నాయకులను ప్రజలు నమ్మి ఓట్లు వేసే పరిస్థితి లేదన్నారు. స్థానిక శాసనసభ్యులు కవ్వంపెల్లి సత్యనారాయణ ఇల్లంతకుంటలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలనీ, లేని యెడల పెద్ద ఎత్తున లబ్ధిదారులను ఏకం చేసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు.

## రిజర్వేషన్ లపై ఎమ్మెల్యే ఒత్తిడి తగదు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

స్థానిక రిజర్వేషన్ ల మార్పుపై ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ అధికారులపై ఒత్తిడి చేయడం తగదని మాజీ ఎంపిటిసి, బి టి ఆర్ వ్యవస్థాపకుడు బెంద్రం తిరుపతి రెడ్డి ఆరోపించారు. ఇల్లంతకుంట జడ్పీటీసీగా నన్ను గెలిపించాలని మండల ప్రజలు దృఢనిచ్చయంతో ఉన్నారని సూచించారు. జనరల్ రిజర్వేషన్ ఉన్నదానిని బీసీ రిజర్వేషన్ గా మార్చమని మరియు ఎంపీపీ జనరల్ రిజర్వేషన్ కూడ ఎస్ సి గా మార్చమని అధికారుల పై ఒత్తిడి చేయడం మానుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఓట్లతోనే గెలవాలి తప్పారిజర్వేషన్ మార్చి అప్రజాస్వామికంగా జడ్పీటిసి ఎన్నికలలో నన్నునిలబడకుండా చేయాలనుకోవడం మానుకోవాలన్నారు. ఇల్లంతకుంట మండల ప్రజల మనస్సు లోనుండి నన్ను వేరు చేయలేరని, పదవి ఉన్నా లేకున్నా ప్రజల గుండెల్లో ఉండే ప్రజా సేవకుడినని తిరుపతి రెడ్డి సూచించారు.

# గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ వెల్దుర్తి గ్రామంలో 20 లక్షల నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి కి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందనిరాష్ట్రంలోనే ఎస్సీ సబ్ ప్లాన్, ఈ జి ఎస్ నిధులు జగిత్యాలకు మంజూరు చేయడంతో పాటుగాగ్రామంలో గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించడం,పశు వైద్య కళాశాల నిర్మాణానికి భూమి పూజ చేయటం జరిగిందని రైతులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తూ దేశంలో ఎక్కడాలేని విధంగా ఏక కాలంలో 2 లక్షల రుణ మాఫీ రైతు భరోసా అమలు చేస్తుందన్నారు రాష్ట్రంలో యూరియా కొరత కు అనేక కారణాలు ఉన్నాయని,కేంద్రాన్ని విమర్శించి రాజకీయం చేయడం అవసరం లేదని,రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ఈ ఈ లక్ష్మణ్ రావు,ఎంపీడీవో రమాదేవి, డిఈ మిలింద్, ఎంపిఓ రవిబాబు, ఎంఈఓ గంగాధర్,మాజీ ఏఎంసీ చైర్మన్లు కొలుగురి దామోదర్ రావు, నక్కల రాధా రవీందర్ రెడ్డి,మాజీ పాక్స్ చైర్మన్



సదాశివ రావు,మాజీ సర్పంచ్లు బాలముకుందాం రౌతు గంగాధర్ ,మల్లారెడ్డి, ప్రకాష్, బుర్ర ప్రవీణ్ ,మాజీ ఎంపిటిసి శంకర్, మాజీ ఉపసర్పంచ్ రమ్యశ్రీ రాజగోపాల్ రావు, నాయకులు వెంకటేశ్వరరావు శ్రీనివాసరావు రవీందర్రావు, శాంతపు రావ్ రామకిషన్ శ్రీకాంత్ నాయకులు,అధికారులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారికి ప్రకాష్‌కు సన్మానం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారిగా మంచిర్యాల జిల్లా చెన్నూరు ప్రధాన పశువైద్యశాలలో అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేస్తున్నటువంటి డాక్టర్ బి ప్రకాష్ కు డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతి లభించింది ఈ మేరకు ఆయన గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు జిల్లా పశువైద్య కార్యాలయంలో గురువారం బోకేతో షాలువతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సహాయ సంచాలకులు డాక్టర్ బోనగిరి నరేష్ మాజీ జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ కె వేణుగోపాలరావు వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ జూనియర్ వెటర్నర్ ఆఫీసర్ ఎం శ్రీనివాస్ బాబు లైవ్ స్టాక్ అసిస్టెంట్లు రాజేందర్ ఎలిగేట్ రవీందర్ వెటర్నరీ అసిస్టెంట్లు గరిగంటి రవి ఆకుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సంఘమిత్ర యూత్ ఆధ్వర్యంలో వైభవంగా బోనాల ఉత్సవం

**రాయికల్ ప్రభాతవార్త:**



రాయికల్ పట్టణంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం సాయంత్రం సంఘమిత్ర (శివాజీ) యూత్ ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రంగురంగుల అలంకరణలు, సాంప్రదాయ వేషధారణలతో ఊరేగింపు కన్నుల పండుగగా సాగింది. భక్తులు ఉత్సాహంగా పాల్గొని దుర్గాదేవి అమ్మవారిని బోనాలతో భక్తిశ్రద్ధలతో అలరించారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర (శివాజీ) యూత్ నిర్వాహకులు, కార్యవర్గ సభ్యులు,మహిళలు, భవాని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రయాణికులకు దసరా బంపర్ ఆఫర్ పండుగ సంధర్బంగా ప్రత్యేక లక్కీడ్రా

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే వారికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అద్వర్యంలో దసరా పండుగ శుభ సందర్భంగా ప్రయాణీకుల కోసం ప్రతేక లక్ష్మీ డ్రా స్కీం ఏర్పాటు చేసింది 2025 సెప్టెంబర్ 27 నుండి అక్టోబరు 06 వరకు సెమీ డీలక్స్, డిలక్స్, సూపర్ లగ్జరీ, లగ్జరీ నాన్ ఏసీ అన్ని ఏసీ బస్సులలో ప్రయాణించిన ప్రయాణికులు ఈ లక్ష్మీ డ్రా కి అర్దులని ఆర్బీసీ డిపో మేనేజర్ కె. కల్పన తెలిపారు ప్రయాణికులు తమ బస్ టికెట్ల వెనుక పేరు చిరునామా ఫోన్ నంబర్ వివరాలు రాసి ఆ టికెట్లను బస్సు స్టేషన్ లోని ఏర్పాటు చేసిన లక్ష్మీ డ్రా బాక్సులో వేయాలని సేకరించిన అన్ని టికెట్లతో 2025 అక్టోబరు 8న కరీంనగర్ రీజనల్ తో కలిపి లక్కీ డ్రా కార్మక్రమం నిర్వహించబడుతుందన్నారు రిజియన్ నుండి ముగ్గురు విజేతల ను ఎంపిక చేయబడతారు అని గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 25,000రెండవ బహుమతిగా 15,000 మూడవ బహుమతి రూ. 10,000 రూపాయలను చెక్కుల రూపకంగా అందించబడును దసరా పండుగ సందర్భంగా ఆర్టీసీ బస్సులను ఉపయోగించి ప్రయాణించి లక్షీ ్మ డ్రాలో పాల్గొని ఇట్టి సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని డిపో మేనేజర్ కె .కల్పన కోరారు.

## ఘనంగా వరల్డ్ ఫార్మసిస్ట్స్ డే

**భారీ ర్యాలీ నిర్వహణ**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న జగిత్యాల డిఎస్పి రఘు చందర్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

డాక్టర్ విఆర్కె కాలేజ్ ఆఫ్ ఫార్మసీ జగిత్యాల ఆధ్వర్యంలో వరల్డ్ ఫార్మసిస్ట్స్ డే సందర్భంగా ర్యాలీ వరల్డ్ ఫార్మసిస్ట్స్ డే సందర్భంగా డాక్టర్ షా ఆలం రసూల్ ఖాన్ చైర్మన్ డాక్టర్ వి ఆర్ కే ఎడ్యుకేషనల్ సొసైటీ హైదరాబాద్ ఆదేశాల మేరకు ప్రొఫెసర్ డాక్టర్ దండు రామకృష్ణ డైరెక్టర్, ప్రొఫెసర్ డాక్టర్ శశిధర్ కో ఆర్డినేటర్ సహకారంతో ప్రొఫెసర్ డాక్టర్ పరమేశ్వర్ హెచ్ ప్రిన్సిపల్, మీర్ కాజిమ్ అలీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పర్యవేక్షణలో..డాక్టర్ వి ఆర్ కే కాలేజ్ ఆఫ్ ఫార్మసీ జగిత్యాల విద్యార్థులు ఉపాధ్యాయులు .."ఆరోగ్య సంరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర" అనే అంశం పై అవగాహన ర్యాలీ ఉదయం జగిత్యాల పాత బస్ స్టాండ్ నుండి కొత్త బస్ స్టాండ్ వరకు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమ ముఖ్య అతిథిగా జగిత్యాల డి ఎస్ పి రఘుచందర్ జెండా ఊపి ర్యాలీనీ ప్రారంభించారు. అనంతరం డి ఎస్ పి ఫార్మాసిస్టులందరికీ వరల్డ్ ఫార్మసిస్ట్స్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థులు బాగా కష్టపడి గొప్ప ఫార్మసిస్టులుగా ఎదిగి ప్రపంచ స్థాయిలో సేవలు అందించాలని మరియు డాక్టర్ వి ఆర్ కె కాలేజ్ ఆఫ్ ఫార్మసీ జగిత్యాల పేరు ప్రతిష్టలను ప్రపంచ స్థాయిలో నిలబెట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం నిర్వహించిన యాజమాన్యానికి మరియు ప్రిన్సిపల్ కి, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అభినందించారు.




# జగిత్యాల వార్త

## సంఘటిత హిందూ సమాజంతోనే దేశాభివృద్ధి

**ఆర్ఎస్ఎస్ జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ సాయి కృష్ణ**

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



సంఘటిత హిందూ సమాజం తోనే దేశాభివృద్ధి జరుగుతుందని దీనికోసమే ఆర్ఎస్ఎస్ గత 100 సంవత్సరాలుగా కృషి చేస్తుందని ఆర్ఎస్ఎస్ జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ సాయి కృష్ణ అన్నారు.ఆర్ఎస్ఎస్ విద్యానగర్ బస్తీ ఆధ్వర్యంలో గురువారం విజయదశమి ఉత్సవాన్ని స్థానిక రామాలయం లో నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ప్రముఖ నేత్ర వైద్యనిపుణులు డా.మృదుల వేణుగోపాల్ రెడ్డి హాజరవగా ప్రధాన వక్తగా సాయికృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1925 సంవత్సరం విజయదశమి రోజున నాగపూర్ లోడా. హెడ్గేవార్ ఆర్ ఎస్ ఎస్ ను కేవలం కొద్దిమంది పిల్లలతో ప్రారంభించారన్నారు.ఎన్నో ఇబ్బందులు,నిర్బంధాలను ఎదురించి ఈ వంద సంవత్సరాల కాలంలో సంఘం ఎన్నో విజయాలు సాధించిందని, సంఘటిత హిందూ సమాజం కోసం నిత్య శాఖ ద్వారా కృషి చేస్తుందని వివరించారు.మన దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు విదేశీ శక్తులు ఎన్నో కుట్రలు పన్నుతున్నాయని,దురదృష్టవశాత్తు మన దేశం లోని కొంతమంది వ్యక్తులు విదేశీ శక్తుల కు వత్తాసు పలుకుతున్నారని వారిపట్ల మనం అప్రమత్తంగా ఉండాలన్నారు.దేశం పట్ల,సంస్కృతి పట్ల దేశప్రజల్లో భక్తి భావం పెంపొందించాలన్నారు.అతి విశిష్టమైన మన కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాలని,అన్నికులాల మధ్య సామరస్య భావనను పెంపొందించుకోవాలని, పర్యావరణంను పరిరక్షి ంచుకోవాలని కోరారు.దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టపరిచేందుకు జీవితం లో స్వదేశీ భావనను పెంపొందించుకోవాలని, వ్యక్తిగతంగా,సామూహికంగా పౌర విధులను పాటించడం ద్వారా దేశం లో క్రమశిక్షణ పెరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరూ నియమాలను పాటించాలని కోరారు.సమాజం కోసం ప్రతి ఒక్కరూ సమయం ఇవ్వాలని కోరారు. విజయ దశమి ఉత్సవంలో భాగంగా శస్త్ర పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఆర్ఎస్ఎస్ నాయకులు శ్రీహరి,కొలిచాల రవీందర్,శంకర్, మధుకర్,రమేష్, మాజీ కౌన్సిలర్ ఏ సి ఎస్ రాజు,ఆర్వ లక్ష్మి,పురుషోత్తం రావు, వెంకట్ రావు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నలంద డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**



నలంద డిగ్రీ కళాశాలలో నలంద కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో కరస్పాండంట్ శ్రీపాద నరేష్ మాట్లాడుతూ దేవుణ్ణి పూలతో పూజిస్తాం కానీ పూవులనే దేవునిగా భావించి పూజించే పవిత్ర పండగ బతుకమ్మ అని తెలంగాణ కే ప్రత్యేకమైన ఈ పండగను ప్రతి సంవత్సరం ఘనముగా నిర్వహిస్తున్నామని తెలిపారు.. ఈ కార్యక్రమం లో వివిధ ఆకృతులలో విద్యార్థినిలు చేసిన బతుకమ్మలు, బతుకమ్మ వేశాధారణ లో అమ్మాయిలు ఆహుతులను ఆకట్టుకున్నారు, విద్యార్థినిలు ఉత్సాహంగా బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు.. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థ...

### ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ గుత్తికొండ రాజశేఖర్ జి....

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

పరమ పూజనీయ డా. కేశవరామ్ బలీరామ్ హెడ్గేవార్ 1925లో మహారాష్ట్రలోని నాగపూర్ లో కేవలం పది మందితో ప్రారంభించిన రాష్ట్రీయ స్వయంసేవ సంఘ్ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఆవిర్భవించిందని ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ గుత్తికొండ రాజశేఖర్ జి అన్నారు. గురువారం తిమ్మాపూర్ ఖండ పర్ల పల్లి లో ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ 1925 నుండి 2025 ఏళ్ల ఆర్ఎస్ఎస్ ప్రస్థానం పూర్తిగా దేశసేవకోసమే కొనసాగిందన్నారు. భారతీయ చరిత్ర , సంస్కృతి, సాంప్రదాయాలను రక్షి ంచడానికి , దేశ పరం వైభవ స్థితి కోసం ఆర్ఎస్ఎస్ వందేళ్ల గా పనిచేస్తుందన్నారు. దేశంలో ఏ ప్రకృతి విపత్తులు. , అనుకోని ప్రమాదాలు సంభవించిన ముందుకు వచ్చి ప్రజలకు సేవ చేసిన ఏకైక సంస్థ ఆర్ఎస్ఎస్ యే అన్నారు. ప్రస్తుతం ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పంచ పరివర్తన్ దిశలో సంఘం ప్రయాణాన్ని మొదలుపెట్టిందన్నారు. అందులో భాగంగా కుటుంబ ప్రబోధన్, పర్యావరణం, సామాజిక సమరత, స్వదేశీ , పౌర నియమాలు / బాధ్యత లు అనే అంశాలతో ముందు కొనసాగుతుందన్నారు. ఈ అనంతరం టీ జి బి పర్లపల్లి శాఖ మేనేజర్ గుగులోతు తిరుపతి మాట్లాడారు. ,ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ఖండ కార్యవాహ ఆవుల కుమార్ జి, ఆర్ఎస్ఎస్ బాధ్యులు నర్సింగ్ జి, పర్లపల్లి ఉపఖండ ప్రముక్ బుడిగే రమేష్ జి తదితరులు పాల్గొన్నారు

## వాగేశ్వరీ లో వైభవంగా ముందస్తు బతకమ్మ సంబరాలు...

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ లోని వాగేశ్వరరీ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ముందస్తు బతుకమ్మ సంబరాలు గురువారం వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు పది అడుగుల భారీ బతుకమ్మను అత్యంత భక్తి శ్రద్దలతో రంగు రంగుల పూలతో అందంగా పేర్చి పూజలు చేశారు. వాగేశ్వరి విద్యా సంస్థ ల జనరల్ సెక్రటరీ గంద్ర శ్రీనివాస్ రెడ్డి,, కోశాధికారి గంద్ర శోభా రాణి,డైరెక్టర్లు వినోద్, సీ. హెచ్. ప్రకాష్ రెడ్డి ఈ సంబరాలను ప్రారంభించారు.. అనంతరం బతుకమ్మ పాటలు, కోలాటం ఆటలతో నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో విద్యా సంస్థల జనరల్ సెక్రటరీ గంద్ర శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పోటీపడుతూ పూలతో తయారు చేసి తీసుకోచ్చిన బతుకమ్మలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ఆడ పిల్లలకు పూల పండుగా అంటే కనుల పండుగే అన్నారు.కార్యక్రమం లో జాయింట్ సెక్రటరీ డి. శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు వినోద్, సీ. హెచ్. ప్రకాష్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



## తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ..

### శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి..

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి ప్రతీకగా బతుకమ్మ పండుగను జరుపుకుంటామని శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి అన్నారు. తిమ్మాపూర్ మండలం ఎల్ యం డి కాలనిలో గల శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో మహిళా అధ్యాపకులు, విద్యార్థులు గురువారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ తీరొక్క పూలతో బతుకమ్మలను అందగాఅలంకరించి తెలంగాణా సంస్కృతి ప్రతిబింభించే



విధంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాటలు పాడుతూ, కోలాటం ఆ డుతో నృత్యాలు చేస్తూ బతుకమ్మను కొలవటం ఆడపడుచుల ఔన్నత్యాన్ని చాటేలా ఉందన్నారు. ఈ కార్యక్రమంలోవిద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## జనావాసాల్లో పొంచి ఉన్న ప్రమాదం

### గ్రానేట్ లారీలతో పొంచి ఉన్న ఇబ్బందులు

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం లో రోడ్ల మీద ప్రతి రోజు యథెచ్ఛగా వందల టన్నుల బరువు గల గ్రానేట్ లారీలు జనావాసాల్లో ప్రమాదపు అంచుల్లో తిరుగుతున్నాయి. వ్యాపారమే లక్ష్యంగా కొనసాగుతున్న ఈ గ్రానేట్ లారీలు అడ్డు అదుపు లేకుండా, వేళా పాళా పాటించకుండా రోడ్ల మీద తిరుగుతున్న లారీలను చూసి ప్రజలు, వాహనదారులు, బాట సారులు జంకుతున్నారు. ఎప్పుడు గ్రానేట్ బండలు మీద పడతాయో అని బిక్కు బిక్కు మంటూ గడుపు తున్నారు. పై చిత్రం లో చూడండి సుందరగిరి గ్రామ ఎక్స్ రోడ్ వద్ద ఉన్న ప్రమాదకర మలుపు నుండి గ్రానేట్ లారీ లోడ్ తీసుకు వెళ్తున్న దృశ్యం మంగళవారం రోజున ప్రభాత వార్త కెమెరాకు చిక్కడం తో క్లిక్ అనిపించడం జరిగింది. ఇప్పటికే రెండు సార్లు లారీ నుండి గ్రానేట్ బండలు కింద పడిన విషయం తెలిసిందే.



## గూడూరు లో దుర్గ భవాని దేవికి ప్రత్యేక పూజలు


### -- భక్తులకు అన్నదానం..

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో శ్రీ రాజరాజేశ్వరి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గా భవాని సన్నిధిలో ఒక మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివాలయం గుడి వద్ద ఉన్న ప్రతిష్ఠిత దుర్గా భవానీ ఆలయంలో ఈ మహా అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం ఆధ్యాత్మిక శోభతో నిండిపోయింది. గురువారం జరిగిన ఈ పవిత్రోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దుర్గ భవాని దేవికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాంతి, శ్రేయస్సు, సంతోషం కోసం ఆమె దైవిక ఆశీస్సులను కోరుతూ అర్చకులు, భక్తులు దుర్గా భవానీ దేవికి ప్రార్థనలు, నైవేద్యాలు సమర్పించారు. అమ్మవారి దయను కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించడంతో ఆలయం కీర్తనలు, భక్తి గీతాలతో ప్రతిధ్వనించింది. భక్తులు పూలు, పండ్లు, ఇతర నైవేద్యాలు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. దుర్గ భవాని అమ్మవారి పూజ అనంతరం శ్రీ రాజ రాజేశ్వరి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కుల, మత, సామాజిక హోదాలకు అతీతంగా వందలాది మంది భక్తులు అమ్మవారి ప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వరి యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త



## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

ఈ నెల 25 నుంచి 27 వరకు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిజామాబాదు జిల్లా ముక్తల్ లో అండర్ 17 విభాగంలో జరగనున్న 35వ సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలకు నగరంలోని పారమిత విద్యార్థులు ఎంపికైనట్లు ఒక ప్రకటనలో



గురువారం పేర్కొన్నారు.అందులో ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి డి.సాత్విక(బాలికల విభాగంలో),10వ తరగతి విద్యార్థి యండి ఇస్మైల్ బాలుర విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు బాలాజీ, తెలిపారు. ఇటీవల అంబేద్కర్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సబ్ జూనియర్ కబడ్డీ బాల బాలికల ఎంపిక పోటీలలో సాత్విక, ఇస్మైల్ అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారనీ ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులను పారమిత విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాద్ రావు, డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, రాకేష్,వినోద్ రావు, వి.యు.మం ప్రసాద్,హనుమంతరావు, ప్రశాంత్, కవిత,సమన్వయకర్తలు, వ్యాయామ ఉపాధ్యాయులు అర్జున్, వేణు, స్వామి అభినందించారు.

## ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు..

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూరు మండల పరిధిలోని పచ్చునూర్ గ్రామంలో గురువారం పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను పిన్నింటి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల బిజెపి అధ్యక్షుడు కంది రాజిరెడ్డి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి, రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్



ఉపాధ్యాయ విద్యారంగంలో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూసల రవి, లక్ష్మారెడ్డి, సంపత్, రిషి వర్ధన్, అఖిల్ రెడ్డి, సంతోష్ రెడ్డి, రామ్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కేంద్ర మంత్రిని కలిసిన మండల బిజెపి నేతలు

వీణవంక, ప్రభాత వార్త:

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను గురువారం కరీంనగర్ పట్టణంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, వీణవంక మండల బిజెపి అధ్యక్షుడు బత్తిని నరేష్ ఆధ్వర్యంలో మండల బిజెపి నేతలు కంకల సంతోష్, మోటం శ్రీనివాస్, సీనియర్ నాయకుడు భాపన్న , యువ నాయకులు ప్రభాకర్ తో కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని వీణవంక అభివృద్ధి పనులతో పాటు కల్వల ప్రాజెక్ట్ మరమ్మతుల పై నిధులు మంజూరు చేయాలని నేతలు కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని నేతలను కోరాడు.



# పట్టణాల అభివృద్ధికి.. ప్రభుత్వం 30కోట్ల నిధుల మంజూరు..

### సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకాలు..

<u>జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:</u>

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనుల కోసం ఒక్కొక్క మున్సిపాలిటీకి 15కోట్ల రూపాయల చొప్పున నిధులు మంజూరు చేస్తూ, గురువారం ఉదయం సర్క్యులర్ జారీ చేసింది. దీనితో నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ నాయకులు మా కృషి ఫలితమే అంటే.. మా ప్రతిపక్ష పార్టీ పోరాట ఫలితమే అంటూ పోటాపోటిగా హుజురాబాద్ అంబేద్కర్ చౌక్, జమ్మికుంట గాంధీచౌక్‌ల వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు, మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారయణ, నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబుల చిత్రపటాలకు హోరాహోరిగా రెండు పట్టణాలలో పాలాభిషేకాలు హుజురాబాద్ కాంగ్రెస్ అధ్యక్షులు కొల్లూరి కిరణ్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వేముల పుష్పలత, ఆలయ చైర్మన్ కొలిపాక శంకర్, పుల్ల రాధ, సొల్లు బాబు, సందమల్ల నరేష్, సందమల్ల బాబు, ఖాజీపేట శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి పాలాభిషేకాలు నిర్వహించారు. జమ్మికుంట స్థానిక గాంధీచౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పర్శురాం రావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశినికోటి, పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, సాయిని రవి, మారెపల్లి భిక్షపతి, శ్రీపతి నరేష్, పాతకాల అనిల్, రావికంటి రాజుల ఆధ్వర్యంలో బోరున కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతల చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకాలు నిర్వహించి, బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రధాన పట్టణలైన హుజురాబాద్, జమ్మికుంట పట్టణాలలో మున్సిపల్ శాఖ నిబంధనల మేరకు సమగ్ర అభివృద్ధి జరిగేందుకు ఒక్కొక్క పట్టణానికి 15కోట్ల రూపాయల చొప్పున 30కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం రాష్ట్రంలో ప్రజాపాలనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తున్న చిత్తశుద్ధికి నిలువెత్తు దర్పణం అని వారు కొనియాడారు. హుజురాబాద్ అంబేద్కర్ చౌక్, జమ్మికుంట గాంధీచౌరస్తాలో భారీ ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ హాయంలో నగరాలకు, పట్టణాలకు ధీటుగా మున్సిపాలిటీలను ప్రభుత్వం తీర్చిదిద్దుతుందని వారు అన్నారు. 2021 ఉప ఎన్నిక తర్వాత రెండు మున్సిపాలిటీలకు ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరుకావడం హర్షణీయమన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌లకు నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబు పలుమార్లు విజ్ఞప్తులు చేసి, ఇక్కడి పరిస్థితులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 154 మున్సిపాలిటీలలో రాష్ట్రంలోనే జమ్మికుంట మున్సిపాలిటీ ప్రపథమ స్థానం సాధించి, రాష్ట్రంలోని మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలిచిందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు కాంగ్రెస్ నాయకులు వెల్లడించారు. అందరి విజ్ఞప్తుల మేరకు మంత్రుల సహకారంతో ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరుకావడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. రానున్న కాలంలో హుజురాబాద్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి సంపూర్ణంగా సహకారం అందిస్తామని, రాష్ట్ర పెద్దలు అభయం ఇచ్చినట్లు కాంగ్రెస్ నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘం నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అధిక సంఖ్యలో తరలివచ్చారు.

**బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం..**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలకు ఒక్కొక్క మున్సిపాలిటీకి 15కోట్ల చోప్పున 30కోట్లు కేటాయించడం హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి పోరాట ఫలితమేనని, ఆయన కృషి వల్లనే తెలంగాణ ప్రభుత్వం తలొగ్గి 30కోట్ల రూపాయలు మంజూరు చేసిందంటూ హుజురాబాద్ అంబేద్కర్ చౌక్‌లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, కరాటే సమ్మన్నల ఆధ్వర్యంలో అశేశంగా తరలివచ్చిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కౌశిక్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయగా, జమ్మికుంట స్థానిక గాంధీచౌక్ వద్ద సింగిల్‌విండో చైర్మన్ పొనగంటి సంపత్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్, రవీందర్‌రావుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతలు బండ శ్రీనివాస్, పొనగంటి సంపత్‌లు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ఇచ్చిన హామీల మేరకు రెండు సంవత్సరాల పాటు రాష్ట్ర ప్రభుత్వంతో వీరోచితమైన పోరాటం చేసి మున్సిపాలిటీల అభివృద్ధి కోసం 30కోట్ల నిధుల మంజూరు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డ పోరాట ఫలితమేనని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బోగం వెంకటేష్, సాంబ శివరెడ్డిలతో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**నిధులు సద్వినియోగం చేయండి.. ప్రజల విజ్ఞప్తి**

ప్రజాస్వామ్య దేశంలో అధికారంలోకి వచ్చిన పాలక ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి ఉండాలని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు ప్రభుత్వ తీరుతెన్నులను పాలన తీరుపట్ల ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి, వారి ప్రతిపక్ష పాత్ర పోషించాలని అప్పుడే ప్రజలకు పాలన ఫలితాలు అందుతాయని జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీల పరిధిలోని 60 వార్డుల ప్రజలు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నేతలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలకు మంచిజరిగే అభివృద్ధి పనులు ఎవరు చేసిన గుండెల్లో పెట్టుకుంటామని, అవసరాలకు ప్రజలు వినియోగించుకుని, ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడితే చిరస్థాయిగా గుణపాఠం చెబుతామని ప్రజలు తెగేసి చెబుతున్నారు. రెండు మున్సిపాలిటీలలో విడుదలైన 30కోట్ల రూపాయలు హుజురాబాద్, జమ్మికుంటలో ఎక్కడ కూడా దుర్వినియోగం కాకుండా అన్ని వర్గాల ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం దీర్ఘకాలిక పనుల కోసం వినియోగించాలని చేపట్టబోయే పనులలో పర్సంటేజీల రూపంలో ఎక్కడ ఒక రూపాయి ఆవినీతి అక్రమాలు జరగకుండా గురువారం హుజురాబాద్, జమ్మికుంట పట్టణాలలో పాలాభిషేకాలు నిర్వహించిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజల కోసం చొరవ తీసుకోవాలని రెండు మున్సిపాలిటీల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## శ్రామిక ఆటోనగర్ వెల్ఫేర్ సొసైటీకి నిధుల మంజూరు

<u>జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:</u>

శ్రామిక ఆటో నగర్ వెల్ఫేర్ సొసైటీకి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద నిధులను గురువారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్ బాబు కేటాయించారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ సొసైటి వారు ప్రణవ్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం జమ్మికుంట పట్టణంలోని శ్రామిక ఆటోనగర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు పరాంకుశం కృష్ణస్వామి మాట్లాడుతూ మా ఆటోనగర్ సొసైటీ కి నిధులు కేటాయించాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబును కోరగా వెంటనే స్పందించి కార్మికుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఆటోనగర్ సభ్యుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఏళ్లుగా ఎదురు చూస్తున్నటువంటి కమిటి హాలు కొరకు కోరపల్లి రోడ్డు నుండి శ్రామిక ఆటోనగర్ వెల్ఫేర్ సొసైటీ వరకు సిసి రోడ్డు కోసం నిధులు కేటాయించడం జరిగిందని, పనులకు ఇప్పుడు మోక్షం లభిస్తుందని, దానికి సహకరించిన ప్రణవ్ బాబు కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సిసి రోడ్డు కోసం 7 లక్షలు శ్రామిక ఆటోనగర్ సొసైటీ కమిటీ హాల్ కోసం 3 లక్షలు కేటాయించడం మొత్తం కలిపి 10 లక్షల విలువ చేసే నిధులను ఎస్‌డిఎఫ్ ఫండ్ ద్వారా ప్రణవ్ బాబు మంజూరు చేపించారని వారికి, జిల్లా మంత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రామిక ఆటోనగర్ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షులు పరాంకుశం కృష్ణస్వామి, ప్రధాన కార్యదర్శి శేషం శ్రీనివాస్, కోశాధికారి పంతాటి రవీందర్, సీనియర్ నాయకులు వీణవంక రామలింగ చారి, రాజ కొమురయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## బిజెపి ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ జయంతి వేడుకలు

<u>హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:</u>

బిజెపి సిద్ధాంత కర్త పండిత్ దీన్ దయాల్ జయంతి వేడుకలు గురువారం హుజురాబాద్ పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ



సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ మానవతావాదం, అంత్యోదయ సృష్టికర్త, దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయులు పండిత్ దీన్ దయాల్ అని అన్నారు. తత్వవేత్త, సంఘ సంస్కర్త, ఆదర్శ కర్మయోగి, గొప్ప దార్శనికుడు, విలక్షణ ఆలోచన పరుడు, దూర దృష్టిగల రాజనీతిజ్ఞుడు, పండిత్ దీన్ దయల్ అని, ఆయన జీవితం నేటి యువతకు, నాయకులకు స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు, కార్యక్రమ కన్వీనర్ గంగిశెట్టి ప్రభాకర్, నాయకులు నరాల రాజశేఖర్, యాంసాని శశిధర్, తిప్పబత్తిని రాజు, మహమ్మద్ అజార్, నాంపల్లి సుమన్, తూర్పాటి రాజశేఖర్, సురేష్, పర్థం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సింగాపూర్ కిట్స్ లో బతుకమ్మ పండుగ వేడుకలు

<u>హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:</u>

హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం బతుకమ్మ పండుగ వేడుకలను విద్యార్థినిలు, మహిళా అధ్యాపకులు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బతుకమ్మలను పేర్చి గౌరమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించి కళాశాల ఆవరణలో బతుకమ్మ పండుగ వేడుకలను చేసుకున్నారు. బతుకమ్మల చుట్టూ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్, డాక్టర్ కే. శంకర్ మాట్లాడుతూ బతుకమ్మ పండగ తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. మన పూర్వీకులు మనకు మంచి సాంప్రదాయాలను ఇచ్చారని, వాటిని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల రిజిస్ట్రార్ డాక్టర్ వి. రాజేశ్వర రావు, డాక్టర్ కే. మధులత, డీన్, డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ కే. రవీంద్ర బాబు, డాక్టర్ అనిల్, యోగేష్ పుండలిక్, గౌరీ పుండలిక్, సుప్రీత, సృజన, స్వప్న పాల్గొన్నారు.



## మున్నూరు కాపు సంఘం మండల యూత్ అధ్యక్షునిగా ప్రశాంత్ పటేల్

<u>వీణవంక, ప్రభాత వార్త:</u>

వీణవంక మండలం మున్నూరు కాపు సంఘం యూత్ అధ్యక్షునిగా మండలంలోని లస్మక్కపల్లి గ్రామానికి చెందిన ప్రశాంత్ పటేల్ ను గురువారం మండలంలో జరిగిన సమావేశంలో నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ నియామక పత్రం అందజేశారు. నా నియామకానికి కృషి చేసిన మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి ఇమిడిశెట్టి మోహన్, యువత రాష్ట్ర కార్యదర్శి అశవేణీ తిరుపతి తో పాటు కుల సంఘ బాంధవులకు ప్రశాంత్ కృతజ్ఞతలు తెలిపారు.



# బిజెపికి మూలపురుషుడు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ

### మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



అంతోధ్యాయ విధానాన్ని రూపొందిచి నేడు ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా అవతరించిన బిజెపికి మూల పురుషుడు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో భారతీయ జనతాదళ్ వ్యవస్థాపక అధ్యక్షులు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి, అంత్యోదయ దివాస్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా దీన్ దయాల్ చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీన్ దయాల్ ఉపాధ్యాయ నిరంతర అధ్యాయన శీలని, కర్మయోగని, తత్వవేత్త అని కొనియాడారు. ప్రస్తుతం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించేందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ జిఎస్‌టి స్లాబ్‌లను తగ్గిస్తూ చారిత్రక నిర్ణయం తీసుకున్నారని, దేశ ప్రజల సొంతింటి కలను సాకారం చేసే దిశగా, సిమెంటుపై పన్నును 29శాతం నుండి 18శాతం తగ్గించి పన్ను భారాన్ని తగ్గించారని, అన్నదాతకు ఎరువులు, యూరియాపై గతంలో ఉన్న 12శాతం పన్నును 5శాతంకి తగ్గించి, రైతన్నకు ఎరువుల కొనుగోలు భారాన్ని తగ్గించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, అశోక్ రావు, రామ్ సింగ్, జంగ చక్రధర్ రెడ్డి, మోటం నర్సింగం, పర్శ సమయ్య, అక్కెపల్లి క్రాంతి, మోర మనోహర్, బెజ్జంకి శ్రీనివాస్, దిలీప్, సందీప్, రమేష్, బండ కరుణాకర్, జెట్టి రాజు, విజయ్ తదితరులున్నారు.

# పండుగ పూట గోపాల మిత్రులు పస్తులేనా

### -జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపతి ప్రవీణ్

ఓదెల, ప్రభాతవార్త:



పశుశవర్ధక శాఖలో గత 25 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న గోపాల మిత్రులకు గౌరవ వేతనం 11050 రూపాయలు మాత్రమేనని అన్నారు ఓదెల మండల కేంద్రంలో గోపాల మిత్ర పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపతి ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపాల మిత్రులకు ప్రతినెల 11050 రూపాయల వేతనం చెల్లించాల్సి ఉండగా 6 నెలలకు ఒక సారి వస్తున్నాయి ఐదు నెలల నుండి వేతనాలు రాక కుటుంబాలు గడవక ఇబ్బందులు పడుతున్నారని ఇందులో పని చేసే గోపాల మిత్రులంతా నిరుపేద మధ్యతరగతి కుటుంబాల కు చెందిన వారని ప్రజా ప్రభుత్వం అని గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి మా బతుకుల్లో వెల్గు నింపుతాడని ఎంతో ఆశ తో ఎదురు చూస్తున్నామని కానీ తెలంగాణ లోనే అతి పెద్ద పండుగ అయినటువంటి దసరా పండుగ కు వేతనాలు రాక గోపాల మిత్రులు బిక్కు బిక్కుమంటూ ఎదురు చూస్తున్నారన్నారు అధికారులు ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్ళి మాకు వేతనాలు పడే విధంగా చూడాలన్నారు అలాగే మేము గత 25 సవచ్చరాల నుండి పశుసంవర్ధక శాఖ లో గోపాలమిత్రులుగా విధులు నిర్వహిస్తున్నారుమా విధులుపశువుల లో కృతిమ గర్భ ధారగొర్రెల లో నట్టల నివారణ మరియు వాక్సినేషన్ లో ప్రభుత్వ పశు సిబ్బంది తో పాల్గొనడం అలాగే గేదలు అవుల లో ఎఫ్ఎండి వాక్సినేషన్ ప్రోగ్రాం లో పాల్గొనడం జరుగుతుందనిడాక్టర్ సలహా మేరకు పశువులకు చికిత్సలు చేస్తామని మా సంస్థను 2000 సంవత్సరం లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం తీసుకోవడం జరిగిందని ఎలాంటి వేతనం లేకుండా తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వచ్చిన తర్వాత 2006 లో 1200 గౌరవ వేతనం తర్వాత 2000 ఇచ్చారని ముఖ్యమంత్రి రోశయ్య అయినా తర్వాత 3500 ఇచ్చారని 2018 లో ముఖ్యమంత్రి కేసీఆర్ 8500 ఇచ్చారు ఆ తరువాత పిఆర్సితో11050 వేతనం అయినది అదే ఇప్పటికీ వస్తుందని మేము ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత సిఎం రేవంత్ రెడ్డి మా జీవితాల్లో వెలుగు నింపుతడాని ఎంతో ఆశ తో ఎదురు చూస్తున్నామని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపతి ప్రవీణ్ కుమార్ తెలిపారు

# పెద్దపల్లి వార్త

## ఘనంగా పండిట్ దీన్ దయాల్ జయంతి

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



పండిట్ దీన్ దయాల్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక 15వ వార్డు బిజెపి కార్యాలయంలో బిజెపి సీనియర్ నాయకులు సామాజికవేత్త మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. అట్టడుగు ప్రజల కొరకు తన జీవితాన్ని అంకితం చేసి ప్రజల పక్షాన నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సేవా పక్వాడ అభియాన్ జిల్లా కన్వీనర్ నల్ల మనోహర్ రెడ్డి, కో కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, మహేందర్, శ్రీనివాస్, సంతోష్, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

పెద్దపల్లి, ప్రభాతవార్త:





సిఐటియు అను బంధ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నూతన కమిటీ ఎన్నికయ్యింది. యూని యన్ జిల్లా 4వ మహా సభలు ఈ నెల 25న ధర్మారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యాడ్‌లో గల ఆకుల రాజయ్య ప్రాంగణంలో నిర్వహించారు. ఈ మహాసభలకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు ముఖ్య అతిథిగా హాజరై గడిచిన మూడు సంవత్సరాల ఉద్యమాలు, పోరాటాలు, సాధించిన విజయాలను సమీక్షి ంచుకుని, భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకున్నారు. అనంతరం పెద్దపల్లి నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఎరవెల్లి ముత్యంరావు, జిల్లా అధ్యక్షులుగా సీపెల్లి రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎండి.ఖాజా, కోశాధికారిగా ఎండి.గౌసోద్దిన్, జిల్లా ఉపాధ్యక్షులుగా ఇరుగురాల లచ్చయ్య, కన్నూరి రామచందర్, పైడిపల్లి నాగయ్య, కూనమల్ల అశోక్, దొడ్ల రాజబాబు, సహాయ కార్యదర్శులు గాలి రెడ్డిమల్ల నాగేశ్వర్, సురేష్, శ్రీనివాస్, జంగపెల్లి నరేష్, గట్టయ్య, ఎదుల్ల రవికుమార్, కమిటీ సభ్యులుగా శాతరాజుల గంగాధర్, వేల్పుల భాస్కర్, దేవేందర్, ఆకుల నరేశ్, అంబాల లక్ష్మణ్, ఎనగందుల వెంకటేష్, దంత కనుకయ్య, సంపత్, శ్రీనివాస్, దొడ్డిపాటి కనుకయ్య, బందరీ అశోక్‌లను ఎన్నుకున్నారు.

## 5న అలాయ్ బలాయ్

గోదావరిఖని, ప్రభాతవార్త:

గత 13 సంవత్సరాలుగా గోదావరిఖనిలో సామాజిక ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అలాయ్ బలాయ్ ఈ సంవత్సరం అక్టోబర్ 5న నిర్వహించనున్నట్లు వేదిక కన్వీనర్ క్యాతం వెంకట రమణ తెలిపారు. గోదావరిఖని జవహార్ నగర్ శిశుమందిర్‌లో వివిధ కుల సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి అలాయి బ్కలె కార్యక్రమం ఆహ్వాన సమితిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బండారి రాయమల్లును, ప్రధాన కార్యదర్శిగా సబ్బు మల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముసుకుల భాస్కర్ రెడ్డి, బొంకూరి మధు, దుబాసి బొందయ్య, రాంటెంకి శ్రీనివాస్, రెడ్డి భాస్కర్, అంశాల వీరేశం, స్వరాజ్ తదితరులున్నారు.

## శ్రీవాణి కళాశాలలో బతుకమ్మ సంబరాలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని శ్రీవాణి జూనియర్ డిగ్రీ, పీజీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభ వంగా జరుపుకున్నారు. విద్యార్థులు పూలతో ఆకర్షణీయమైన బతుకమ్మలు వివిధ రూపాలలో తయారుచేసి బతుకమ్మ ను ఆట పాటలతో జరిపారు. కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ పాల్గొని పిల్లలతో బతుకమ్మ ఆడి అనంతరం ఆమె మాట్లాడుతూ ఇప్పటి తరం విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలు తెలపటం ఎంతో అవసరమని, అన్ని దేవతలను పూలతో పూజిస్తే పూలనే దేవతగా పూజించే పండగ మన బతుకమ్మని అన్నారు. విద్యార్థులందరికీ గౌరమ్మ ఆశీస్సులు ఉండి చక్కని విద్యను అభ్యసించాలన్నారు. ఆకర్షణీయంగా తయారు చేసుకచ్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక, కళాశాల ప్రిన్సిపల్స్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్ అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

జూలపల్లి, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా జూలపల్లి మండల కేంద్రంలో గురువారం వారి చిత్రపటానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అద్యక్షులు కొప్పుల మహేష్ మాట్లాడుతూ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గొప్ప భారతీయ తత్వవేత్త, ఆర్థికవేత్త, చరిత్రకారుడు, పాత్రికేయుడు, సామాజికవేత్త, రాజకీయ శాస్త్రవేత్త, భారతీయ జనసంఘ్ పార్టీ పూర్వ అధ్యక్షులు, బిజెపి పార్టీ సిద్ధాంతమైన ఏకాత్మా మానవతావాదం, అంత్యోదయను ప్రవచించిన పండిత్ దీన్ దయల్ అని వారి యొక్క ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేత గుడిపాటి సంతోష్ రెడ్డి, బూస రవీందర్ గౌడ్, వేంసాని కొమురయ్య, నల్ల గంగారెడ్డి, బెజ్జెంకి రమేష్, సింగిరెడ్డి జలపతి రెడ్డి, అరపెల్లి మల్లేష్, పొట్టల సందీప్, కూసుకుంట్ల మోహన్ రెడ్డి, నాడెం రాజిరెడ్డి, అశోక్, తదితరుల పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన డా. బి. ప్రకాష్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఇటీవలే పదోన్నతిపై జగిత్యాల జిల్లా పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారిగా నియమింపబడిన డాక్టర్ బి. ప్రకాష్ గారు నేడు బాధ్యతలు స్వీకరించి జిల్లా కలెక్టర్ శ్రీ బి.సత్యప్రసాద్, ఐఎఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలవటం జరిగినది. ఇప్పటివరకు జిల్లా అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వర్తించిన పెద్దపెల్లి సహాయ సంచాలకులు డాక్టర్ కే.వేణుగోపాల్ రావు గారు పదవి బాధ్యతల నుండి రిలీవ్ అయినారు.




## హిందూ రాష్ట్ర భావనకు పురుడుపోసిన మహర్షి పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ

### బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్

చొప్పదండి-ప్రభాతవార్త:



హిందూ రాష్ట్ర భావనకు పురుడు పోసిన మహర్షి మహనీయుడు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని బిజెపి చొప్పదండి మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని అర్నకొండ గ్రామంలో ఆయన జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు.స్వదేశీ, స్వావలంబన ఆలోచనలకు అంకురార్పణ చేసిన దేవర్షి అని అన్నారు. ఏకాత్మతా మానవతా వాదమే నిజమైన జాతీయవాదంగా భావించిన రాజర్షి పేరుపొందారున్నారు భారతీయ మొక్కలు నాటడం జరిగింది ఈ సందర్భంగా మొక్కలను నాటారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గొల్లగట్టయ్య మండల జడ్పిటిసి ఫుల్ టైం కన్వీనర్ సింగిరెడ్డి భూమిరెడ్డి, మాజీ అసెంబ్లీ కన్వీనర్ మొగిలి సారయ్య, బూత్ అధ్యక్షులు దామెర మధుసూదన్ రెడ్డి , దయ్యాల శేఖర్, తాళ్లపల్లి రవి, నాయకులు గంటల గంగారెడ్డి, పాలోజి వెంకటరమణ, సంతోష్, శ్రీకాంత్, తమ్ముడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రిబ్ కో సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న వెల్మ మల్లారెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:



న్యూఢిల్లీలో నిర్వహించిన క్రిభ్ కో సర్వసభ్య సమావేశంలో చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి హాజరైనారు. ఈ సర్వసభ్య సమావేశంలో క్రిభ్ కో నూతన చైర్మన్ గా ఆంధ్రప్రదేశ్ కు చెందిన వల్లభనేని సుధాకర్ చౌదరి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. సంఘ అధ్యక్షులు నూతనంగా ఎన్నికైన అధ్యక్షుల వారికి శుభాకాంక్షలు తెలుపుతూ, కరీంనగర్ జిల్లా రైతులు యూరియా కొరత వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కరీంనగర్ జిల్లాకు ప్రత్యేకంగా యూరియా కేటాయించాలని కోరారు. దీనికి వారు సానుకూలంగా స్పందించి యూరియా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొండూరి రవీందర్ రావు, పోరండ్ల సొసైటీ చైర్మన్ స్వామి రెడ్డి, అల్మాస్పూర్ సొసైటీ అధ్యక్షులు ముచ్చిడి మోహన్ రెడ్డి కల్లెడ సొసైటీ అధ్యక్షులు సందీప్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కాత్యాయని రూపంలో అమ్మవారు దర్శనం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని మాతా యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాట చేసిన దుర్గాదేవి మండపం వద్ద గురువారం అమ్మవారు శ్రీ కాత్యాయని దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహానికి గాజులను అలంకరించారు. అర్చకులు సింహాచలం ప్రభాకరచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారి సమక్షంలో బాలికలకు కుమారి పూజలు చేశారు. అనంతరం భక్తులకు ఆశీర్వచనాలను అందజేశారు

## పంచ పరివర్తన ద్వారానే హిందూ సమాజ పరివర్తన సాధ్యం

### .జిల్లా కార్యవాహ్ గోల్కొండ నాగరాజు

రాయికల్ ప్రభాతవార్త:



రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ రామాజీపేట్ శాఖ ఆధ్వర్యంలో శతజయంతి సందర్భంగా గురువారం గ్రామంలో గల రెడ్డీస్ పంక్షన్ హాల్ ఘనంగా విజయదశమి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి అయిలేని ఎర్రరెడ్డి మాట్లాడుతూ హిందువులందరు ఐక్యంగా ఉండి పార్టీలకు అతీతంగా సనాతన ధర్మ పరిరక్షణకు పాటుపడాలనీ, ఆర్.ఎస్.ఎస్ లేకుంటే ప్రస్తుతం మనము మన దేశమే లేదని, సంఘం దేశంలో ఎన్నో సేవా కార్య క్రమాలు చేస్తోందని అన్నారు. ప్రధాన వక్తగా పాల్గొన్న ఆర్.ఎస్.ఎస్ జిల్లా కార్యవాహ్ గోల్కొండ నాగరాజు మాట్లాడుతూ సంఘం నిత్య శాఖల ద్వారా జాతీయ భావాలు కలిగిన దేశభక్తులను తయారు చేస్తుందని, అటువంటి మహోన్నత జాతీయవాద వ్యక్తుల ద్వారా, దేశభక్తి కలిగిన పరిపాలకుల ద్వారా దేశం అతిపెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా నిర్మితమోతుందనీ, విశ్వగురు స్థానం వైపు అడుగులు వేస్తుందని, దేశ పరమవైభవ స్థితి సాధనే ధ్యేయమని అన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో కార్యకర్తలు ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేసి ఆహారం, మందులు పంపిణీ చేసి వేలాది ప్రాణాలను కాపాడారని గుర్తుచేశారు. వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంఘం పలు రకాల విభాగాలతో సేవా భావంతో ప్రజలలో దాతృత్వాన్ని పెంపొందిస్తోందని అన్నారు. దేశంలో సమాజ పరివర్తన అనేది వ్యక్తి పరివర్తన ద్వారానే సాధ్యమని, ఆ పరివర్తనకు "పంచ పరివర్తనఖి కీలకమని అన్నారు. స్వదేశీ, పర్యావరణ రక్షణ, కుటుంబ వ్యవస్థ బలోపేతం, సామాజిక సామరసత, పౌర విధుల ఆచరణ ఈ ఐదు అంశాలు సమాజ మార్పుకు పునాది రాళ్ల అవుతాయని చెప్పారు. అసురుల మీద దైవ శక్తి విజయం సాధించిన సందర్భమే విజయదశమి అని, చరిత్రలో ఎప్పుడైతే అధర్మం విస్తరిస్తుందో అప్పుడు మహానుభావులు అవతరిస్తారని, అదే క్రమంలో 1925 లో డాక్టర్ హెడ్గేవార్ ఆర్.ఎస్.ఎస్ స్థాపన చేసి దేశంలో ధర్మ ప్రతిష్టాపనకు నాంది పలికారని వివరించారు. అలాగే ఆర్.ఎస్.ఎస్ స్వయం సేవకులు సమా జాన్ని సంఘటితం చేసి 500 వందల ఏళ్ల పోరాటం తర్వాత అయోధ్యలో భవ్యమైన శ్రీరామ మందిరం నిర్మాణాన్ని సాధ్యంచేశారని, తిరుమల తిరుపతి పరిరక్షణ సమితి ద్వారా మత మార్పిడి ప్రయత్నాలను అడ్డుకున్నారని, కాశ్మీర్లో 370వ ఆర్టికల్ రద్దుకు దోహదం చేశారని ఆయన గుర్తు చేశారు. సేవా, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో ఆర్.ఎస్.ఎస్ ప్రపంచంలోనే అతి పెద్ద స్వచ్ఛంద సంస్థ (ఎన్జీవో)గా నిలిచిందని చెప్పారు. మన పిల్లలకు చిన్నతనం నుండే మనం సాంస్కృతి సాంప్రదాయాలు నేర్పుతూ ఆచరింపజేయించాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్, ఖండ సంపర్క్ ప్రముఖ్ పందిరి లక్షీ ్మ నర్సయ్య, మాజీ సర్పంచ్ వాసరి రవి యాదవ్, మాజీ ఎంపిటిసి ఆకుల మహేష్, గంగారెడ్డి, ఖండ సహావ్యవస్థా ప్రముఖ్ అంబల్ల శివ, బోయిని నరేందర్, వట్టిమల్ల శ్రీనివాస్, కట్ట రాము, ఆర్మూరి నరేందర్, ఎనుగంటి నాగరాజు, కంటె భూమేష్, శ్రీనివాస్, మల్లారెడ్డి, రాజరెడ్డి, స్వామి రెడ్డి, రవిందర్ రెడ్డి, సత్యం రెడ్డి, భూమరెడ్డి గడ్డం అజయ్, రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల తల్లితండ్రుల అధ్యాపకుల సమావేశం

### తల్లి తండ్రులకు వినూత్నంగా అధ్యాపకుల ఆహ్వానం

బీర్పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సెప్టెంబర్ 26న జరిగే మెగా పేరెంట్ లెక్చరర్ మీటింగ్ కు విద్యార్థుల తల్లిదండ్రులకు వినూత్నంగా ఆహ్వానం తెలుపుతూ ప్రచారం చేశారు.లెక్చరర్లు విద్యార్థుల ఇళ్లకు నేరుగా వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులకు బొట్టు పెట్టి మరి కళాశాలలో జరిగే పేరెంట్స్ లెక్చరర్ మీటింగ్ కు హాజరు కావాలని కోరారు. అధ్యాపకులు ఆయా గ్రామాలకు నేరుగా వెళ్లి సెప్టెంబర్ పేరెంట్స్ లెక్చరర్ లమీటింగ్ కోసం ఇంటింటి ప్రచారం చేస్తూ పేరెంట్స్ ను కళాశాలకు రావాల్సినది కోరడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలిపారు.

## శ్రీ చైతన్య కళాశాలలో అట్ల బతుకమ్మ సంబరాలు

చొప్పదండి ప్రభాతవార్త:




చొప్పదండి పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో అట్లా బతుకమ్మసంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల కరెస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవ పండుగ అని , దీన్ని తెలంగాణ ప్రజలు ప్రపంచములో ఎక్కడున్నా ఎంతో ఘనంగా జరుపుకుంటారు అని తెలిపారు. తెలంగాణ సంస్కృతి నీ ప్రతిబింబించే ఈ పండుగని తెలంగాణ ఆడపడుచులు ఆట పాటలతో జరుపు కుంటారు అని తెలిపారు.కళాశాల విద్యార్థిని లు బతుకమ్మ పాటలతో, కోలాటం తో ఆడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డైరెక్టర్ గుండెటి వెంకటరమణ, డైరెక్టర్లు పంతగాని అనిల్, వెంగళ హరిప్రసాద్,అధ్యాపక బృందం స్వప్న,జగన్,రాజేశం సతీష్, మోనిక, రేఖ, వందన, లావణ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## కళాశాల పేరెంట్స్ ఇంటికి వెళ్లి ఆహ్వానించిన లెక్చరర్లు

మల్యాల, ప్రభాతవార్త:



తమ కాలేజీ విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదగడానికి ఉత్తమ మార్కులు సాధించే దిశగా మల్యాల ప్రభుత్వ కాలేజీ ప్రిన్సిపాల్, లెక్చరర్లు రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ బోర్డు వినూత్నంగా చేపట్టిన పేరెంట్స్ మెగా మీటింగు కు తప్పకుండా హాజరు కావాలని కోరుతూ గురువారం మల్యాల కాలేజీ లెక్చరర్లు వర్షం సైతం లెక్కచేయకుండా విద్యార్థుల ఇండ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులకు బొట్టు పెట్టి ఆహ్వాన పత్రిక అందించారు, ఈనెల 26న జరిగే మెగా సమావేశానికి హాజరై విద్యార్థుల ఉత్తమ ఫలితాలు వారి అభివృద్ధి కోసం విద్యార్థుల తల్లిదండ్రులు సలహాలు ఇవ్వాలని అదేవిధంగా విద్యార్థుల ప్రగతిపై కూడా ఈ సందర్భంగా చర్చించడం జరుగుతుందన్నారు, ఆహ్వానించిన వారిలో లెక్చరర్లు రచన ,అనుషా పాల్గొన్నారు.

## అనారోగ్యంతో కల్లేపల్లి ఆనందం మృతి

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణానికి చెందిన కల్లేపల్లి ఆనందం అనారోగ్యంతో మృతి చెందారు ఈ మేరకు ఆయన గత కొన్ని సంవత్సరాలుగా పక్షవాతంతో అనారోగ్య తో బాధపడుతున్నారు ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి మృతి చెందారు కల్లేపల్లి ఆనందం గతంలో కాంగ్రెస్ పార్టీలో పలు పదవులను నిర్వహించారు దళిత సంఘాలలో క్రియాశీలకంగా నిలిచారు ఆయన మృతి పట్ల అంబేద్కర్ సంఘం నాయకులు నివాళులు అర్పించారు ఆయన మృతి తీరని లోటు అని ఆయన సేవలను కొనియాడారు

# ఎంబిబిఎస్ సీటు సాధించిన మాలోత్ ఠాకూర్‌కు గ్రామ పెద్దల సన్మానం

రుద్రంగి ప్రభాతవార్త:

రుద్రంగి మండలం సర్పంచ్ తండా గ్రామానికి చెందిన మాలోత్ సంతోష్ శారద వారి యొక్క చిన్న కుమారుడు మాలోత్ ఠాకూర్ సిద్దిపేట ప్రభుత్వ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించిండం జరిగింది. ఒక గిరిజన కుటుంబంలో పుట్టిన బిడ్డ ఎంబిబిఎస్ సీటు సాధించినందుకు ఇమ్మాడి మానాల లోని గ్రామ పెద్దలందరూ కలిసి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. రానున్న రోజుల్లో కష్టపడి చదివి ఎంబిబిఎస్ పట్టా పొంది డాక్టర్ గా మంచి పేరు తెచ్చుకోని మానాల గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశీర్వదించడం జరిగింది. ఠాకూర్ ఈ సీటు సంపాదించడం పట్ల గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. మాలోత్ ఠాకూర్ చదువుకు అండగా నిలిచిన వారి తల్లి తండ్రులను కృషి ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మనలా మాజీ సర్పంచ్ రిటైర్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ మాలోత్ నరహరి నాయక్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దేగావత్ తిరుపతి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ భూక్యా అంబర్సింగ్, మాజీ గ్రామ సర్పంచ్, మాజీ ఉపసర్పంచ్, భూమా నాయక్, రఘుపతి గంగ్య నాయక్, శర్మన్ చందర్, గజన్ లాల్, సంతోష్, బన్యాజీ, గుగులోత్ దేవేందర్, మదన్, నాయకులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

# దుర్గామాత వద్ద కుంకుమ పూజలు

-భక్తులకు అన్నదానం

చందుర్తి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:





చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గా మాతకు గురువారం మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. దేవి శరన్న వరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గా మాత గురువారం కాత్యాయని అవతారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ప్రతిరోజు అమ్మవారికి నిత్యాలంకరణ ప్రత్యేక పూజలు నిర్వ హిస్తున్నారు. బండపల్లి గ్రామానికి చెందిన మ్యాకల నర్సయ్య మల్లవ్వ దంపతులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా దుర్గామాతను మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, బిజెపి మం డల అధ్యక్షులు మొకిలే విజేందర్ నాయకులు మార్త సత్తయ్య, ఏనుగుల లచ్చిరెడ్డి, లింగంపల్లి బాబు ప్రత్యేక పూజలు చేశారు, ఈ కార్యక్రమంలో మ్యాకల రాజు, నాగరాజు, మహిపాల్, వేణు, మధుసూదన్ రెడ్డి, తాళ్లపల్లి కాశీనాథం, పందిరి శ్రీను, తీపి రెడ్డి మనోహర్ రెడ్డి తో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# పూజా దీనదయాళ్ ఉపాధ్యాయ పండిట్‌జీ జయంతి వేడుకలు

-భారతీయ జనతా పార్టీ రుద్రంగి మండల అధ్యక్షుడు కర్ణావత్తుల వేణుగోపాలరావు

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని గురువారం భారతీయ జనతా పార్టీ రుద్రంగి మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో పూజా దీనదయాళ్ ఉపాధ్యాయ పండిట్ జీ చిత్రపటానికి పూలమాల వేసి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గండి శ్రీనివాస్, ట్రెజరర్ తాళ్ళపెల్లి బాలకిషన్ రావు, ప్రధాన కార్యదర్శి మల్యాల శ్రీనివాస్, మండల బిజెపి మాజీ అధ్యక్షులు అల్లూరి అశోక్ రెడ్డి, బిజెపి మండల కిషన్ మోర్చా అధ్యక్షులు అల్లూరి రవీందర్ రెడ్డి, కార్యదర్శి బలగం శ్రీధర్, కార్యదర్శి లౌడ్య శ్రీనివాస్, పందుగ గంగాధర్, అక్కినపల్లి నరసింహారావు, నెవురి ఊరికిషన్, మరిపెల్లి దశరథం తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రోడ్డుపై గుంతలు పూడ్చివేత

ప్రభాత వార్త కొనరావుపేట:



రోడ్డుపై గుంతలు పడి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నరాని కాంగ్రెస్ నాయకులు స్పందించి గురువారం శ్రమదానంతో గుంతలు గుంతలు పూడ్చారు. మండలంలోని సుద్దాలమారుపాక ప్రధాన దారిలోని కల్వర్టు దెబ్బతిని కుంగి తరచు గుంతలు పడడంతో అటుగా వెళ్లే ప్రయాణికులు, వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇట్టి విషయాన్ని పలుమార్లు అధికారులకు తెలియజేసిన గుంతలను కాంక్రీట్ తో పర్మినెంట్ గా పూడ్చక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ గుంతలతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నందున మంగళ్ళ పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకుడు బాధవేణి బాలరాజు ఆధ్వర్యంలో డస్ట్ తో గుంతలను పూడ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్, శేఖర్, పరశురాములు, మల్లేశం, మహేష్, హరీష్, నాగరాజు, దాసు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడికి మాతృవియోగం

## అంతిమ యాత్రలో పాల్గొన్న ప్రభుత్వ విప్

చందుర్తి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:



చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామికి మాతృ వియోగం జరిగింది, రామ స్వామి తల్లి చింతపంటి మల్లవ్వ అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నర్సింగాపూర్‌లో చింతపంటి మల్లవ్వ బౌతి కాయనికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు, రామ స్వామికి మనోధైర్యాన్ని నిం పారు. మల్లవ్వ అంతిమ యాత్రలో ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు న్యాత నవీన్ నాయకులు బాణాల రవీందర్ రెడ్డి, గొట్టే ప్రభాకర్, పుల్కాం మోహన్, ముస్కు ముకుంద రెడ్డి, ధర్మపురి శ్రీనివాస్, సంతపురి బాలు, నేతికుంట జలపతి, దారం చంద్రం, బిరాజు కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం పొంచి ఉన్న ప్రమాదం

చందుర్తి, సెప్టెంబర్ 25: ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు రైతుల ప్రాణాలను హరించే స్థితిలో ఉన్నాయి. ఈ తీరుపై సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై రైతుల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చందుర్తి మండల కేంద్రానికి చెందిన రైతు నక్క మహిపాల్ తన వ్యవసాయ పొలానికి కరెంట్ సరఫరాకు దరఖాస్తు చేసుకున్నారు. విద్యుత్ స్తంభాలు మంజూరు చేసిన అధికారులు అసంపూర్తి పనులతో అలసత్వం వహిస్తున్నారు. 18 నెలల క్రితం స్తంభాలు ఏర్పాటు చేసిన ఓ స్తంభానికి కడసారం లేక విద్యుత్ వైర్లు వేలాడుతు న్నాయని రైతు వాపోయారు. అధికారుల చుట్టూ ప్రదక్షణలు చేసిన ఫలితం లేకపోవడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వరి పొలాలు కోతకస్తున్న సమయంలో అటుగా వెళ్లే హార్వెస్టర్లు, ట్రాక్టర్లు ఇతర వాహనాలకు రైతులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేయాలని కోరారు. సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ సమస్య తన దృష్టికి రాలేదని విద్యుత్తు పనులను వెంటనే చేపడుతామన్నారు.

# ఘనంగా దీన్ దయాల్ జయంతి వేడుకలు

చందుర్తి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:



విద్యార్థి నాయకుడు, జాతీయ వాది, అత్యుత్తమ మానవతవాది పండిత్ దీన్ దయాల్ జయంతి వేడుకలను చందుర్తి మండల బిజెపి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. దీన్ దయాల్ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు మొకిలే విజేందర్ మాట్లాడుతూ దీన్ దయాల్ ఆర్ఎస్ఎస్ అధ్యక్షుడిగా, భారతీయ జనతా సంఘ ఉపాధ్యక్షుడిగా పనిచేస్తూ శ్యామ్ ప్రకాష్ ముఖర్జీ మరణ అనంతరం ఆపద సమయంలో పార్టీ అధ్యక్షుడిగా సేవలు అందించి భారతదేశానికి బిజెపి పార్టీకి పునాదులు వేశారని గుర్తు చేశారు, ఆయన అడుగుజాడల్లో యువత నడవాలని కోరారు, ఈ కార్యక్రమం లో బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, మార్త సత్తయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ నాయకులు చిలుముల హనుమయ్య చారి, రాకేష్, బోరుగాయ తిరుపతి, చిర్రం తిరుపతి, మర్రి రాజు, మల్లారెడ్డి, నరసయ్య తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తిలో ఘనంగా దుర్గ మాత బోనాల పండుగ

చందుర్తి ప్రభాతవార్త:

చందుర్తి మండల కేంద్రంలో బోనాల పండుగను గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు, దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాతకు బోనాలను ఘనంగా నిర్వహించారు, డప్పు చప్పుళ్ళు, బైండ్ల వారి నృత్యాలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు, ఈ బోనాల పండుగ వేడుకలో బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు నాయ కులు తిప్పని శ్రీనివాస్, చిలక పెంటయ్య, ఏనుగుల శ్రీనివాస్, మార్త గంగాధర్, పోతరాజు నగేష్ పాల్గొన్నారు.



# జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

## ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్

మంథని ప్రభాతవార్త:

ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండే జర్నలిస్ట్ లు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్ అన్నారు. గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు, డాక్టర్ దీక్షిత్ 120 మందికి వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేసి ఆరోగ్య సలహాలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ మంథని ప్రెస్‌క్లబ్ జర్నలిస్టులతో పాటు స్థానిక ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో పండుగలు, సెలవులతో సంబంధం లేకుండా 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు బర్ల సంపత్, ప్రధాన కార్యదర్శి



పోతరాజు సమ్మయ్య, సహాయ కార్యదర్శి గంధం అంజి బాబు, కోశాధికారి తగరం రాజు, సీనియర్ జర్నలిస్టులు కొమురోజు మారుతీ, కొమురోజు చంద్రమోహన్, అంకరి ప్రకాష్, కంది కృష్ణారెడ్డి,ఆర్ల బాపు, పెండ్యాల రామ్ కుమార్, లక్కాకుల నాగరాజు, బాసాని సాగర్, ఒజ్జల శ్రీనివాస్, లింగాల సురేష్, దొరగోర్ల రవీందర్, కేసరపు రవి, బండారి సమ్మయ్య, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమష్టి కృషితో స్వచ్ఛత సాధ్యం

–నగర డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి

–గోదావరి పుష్కర ఘాట్ వద్ద స్వచ్ఛత కార్యక్రమం

గోదావరిఖని, ప్రభాతవార్త:



సమష్టి కృషితో స్వచ్ఛత సాధ్యమని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి అన్నారు. స్వచ్ఛతా హీ సేవలో భాగంగా గురువారం గోదావరి నది పుష్కర ఘాట్ వద్ద నిర్వహించిన ఏక్ దిన్.. ఏక్ ఘంటా.. ఏక్ సాత్.. నేషన్‌వైడ్ వాలంటరీ శ్రమధాన్ కార్యక్రమంలో నగర పాలక సంస్థ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొని సమగ్ర పరిశుభ్రత డ్రైవ్ చేపట్టి గోదావరి ఒడ్డున ఉన్న ప్లాస్టిక్, చెత్త ఏరి వేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతా క్రమ శిక్షణ సంస్కృతిని ప్రోత్సహించడానికి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఒక మైలు రాయి అని అన్నారు. ఈ కార్యక్రమం సమష్టి కృషి శక్తిని నిరూపించిందని అన్నారు. నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, మెప్మా సిఓలు ఊర్మిళ, శ్వేత, ప్రియ దర్శిని, వార్డు అధికారులు, సానిటరీ జవాన్లు, ఎకో వారియర్స్ ప్రతినిధులు శివ కృష్ణ, కరుణా కర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ ఫార్మాసిస్ట్ దినోత్సవం

గోదావరిఖని, ప్రభాతవార్త:

అంతర్జాతీయ ఫార్మసిస్ట్ దినోత్సవం సందర్భంగా సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎసిఎంఓ డాక్టర్ బి.అంబిక హాజరయ్యారు. ఈ సందర్భంగా 29 మంది ఫార్మాసిస్టులకు శాలువాలు కప్పి, మెమొంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఎంఓఎఐ అధికారి డాక్టర్ విష్ణుమూర్తి, డాక్టర్లు రమేష్, సతీష్, రామ్మోహన్, శ్రీనివాస్, అరవింద్, మురళీకృష్ణ, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జీదుల శ్రీనివాస్, వేముల అశోక్, సింగరేణి ఏరియా హాస్పిటల్ మ్యాట్రిన్ నిర్మల కుమారి, సుమంగళి, దారా సుశీల, అడప కుమారస్వామి, ఫార్మసిస్టులు పద్మలత, సరోజ, వెంకటేశ్వర్లు, రత్నమాల, శ్రీనివాస్, గౌరీ, విజయలక్ష్మి, లక్ష్మి, సంతోష్, ఫ్లారెన్స్ తదితరులున్నారు.



# మానేరు నది ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎస్సై దీకొండ రమేష్

ఓదెల, ప్రభాతవార్త:



అధిక వర్షపాతం ఉన్నందున ఓదెల మండల ప్రజలు అలాగే మానేరు నది పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ అన్నారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మానేరు పరివాహక ప్రాంతంలో ఉధృతంగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల ప్రజల తో పాటు మానేరు నది పరివాహక గ్రామాలైన గుంపుల గ్రామంలోని శ్రీ రామభద్ర దేవాలయం దర్శనం కోసం వచ్చే భక్తులు, గుంపుల, ఇందుర్తి బాయమ్మపల్లి, రూప్ నారాయణపేట, పొత్కపల్లి, మడక, కనగర్తి,కేశవపూర్, గుండ్లపల్లి గ్రామాల ప్రజలు రైతులు రైతు కూలీలు పశువుల కాపరులు చేపలు పట్టేవారు లోతట్టు ప్రాంతాల ప్రజలు మానేరునదిని దాటే ప్రయత్నం చేయవద్దని భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వరద ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్ట్, రహదారులపై నుండి ప్రజలు దాటవద్దని, జలాశయాలు,చెరువులు, కుంటలను చూడడానికి వెళ్లకూడదని అన్నారు. శిధిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్స ఫర్స్ తాకవద్దని, గ్రామాలలో చేపల వేటకు ఎవరు వెళ్ళవద్దని, రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలని, నీరు నిల్వ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గరికి వెళ్లరాదని, వాటర్ ఫాల్స్ లాంటి ప్రాంతాలను సందర్శించవద్దని తెలిపారు.అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు బయటకు రావద్దని, వరద ప్రవాహాల వద్ద బందోబస్త్ ఉన్న పోలీస్ సిబ్బంది సూచనలు పాటించి పోలీసు వారికి సహకరించాలని ఎస్సై రమేష్ విజ్ఞప్తి చేశారు.

# 26న తల్లిదండ్రుల, అధ్యాపకుల మెగా సమావేశం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఈ నెల 26న పెద్దపల్లి జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల, అధ్యాపకుల మెగా సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్స్, అధ్యాపకుల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 26న ఒకేసారి తల్లిదండ్రుల, అధ్యాపకుల పరస్పర సమావేశం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశం ద్వారా విద్యార్థుల విద్యా ప్రగతి క్రమశిక్షణ హాజరు సమగ్ర అభివృద్ధిపై చర్చలు జరుగనున్నాయని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులు అధ్యాపకులు సహకారం అత్యంత కీలకమని, ఈ సమావేశాల ద్వారా విద్యా ప్రమాణాలు మరింత బలోపేతం అవుతాయన్నారు. తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశానికి తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రికల ద్వారా ఆహ్వానించామని, తల్లిదండ్రులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరై విద్యార్థులు అభ్యున్నతికి సహకారం అందించాలని పేర్కొన్నారు.

## మంథని వార్త

# నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకుల అందజేత

ముత్తారం, ప్రభాతవార్త:



సింగరేణి యువ బలగం సభ్యుడు ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన సింగరేణి ఓసిపి 2లో జనరల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న దుండె రాజేందర్ కుమారుడు కౌశిక్ కుమార్ వర్మ జన్మదినం సందర్భంగా అదే గ్రామానికి చెందిన నిరుపేద గరిగంటి నారాయణ కుటుంబానికి నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోవిందుల పద్మ ఆనంద్, వీరగోని సంతోష్, మంద సురేష్, క్రాంతి కుమార్, చిరంజీవి, పాశం శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్తులున్నారు.

# కోర్టు ఆవరణంలో బతుకమ్మ సంబరాలు

మంథని ప్రభాతవార్త:



మంథని కోర్టు ఆవరణలో గురువారం మద్యాహ్నం బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి వి.భవాని,కోర్టు సిబ్బంది,మహిళా న్యాయవాదులుజి .శ్రీలక్ష్మి,బండ మాధురితోపాటు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కే.రఘోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి యం. సహేందర్ రెడ్డి, గ్రంథాలయ కార్యదర్శి కటుకం శ్రీనివాస్,ఏజీపి బి ఆంజనేయులు,సదన్ కుమార్,శశి భూషణ్ కాచె,మంథని శ్రీనివాస్, కుమార్ లు పాల్గొన్నారు.

# నేడు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

మంథని రూరల్ ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా మంథని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో నేడు జరగబోయే మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ కు హాజరవ్వాలని అధ్యాపకులు ఇంటింటికి వెళ్ళి విద్యార్థుల తల్లిదండ్రులకు కరపత్రాలతో వినూత్న ప్రచారం చేపట్టారు.విద్యార్థుల యొక్క ప్రగతిని హాజరు శాతాన్ని తెలుసుకొని అధ్యాపకులకు తగు సలహాలు సూచనలు ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ సమావేశానికి అధిక సంఖ్యలో తల్లిదండ్రులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ప్రిన్సిపల్ కోట ఉష తెలిపారు.

## ఉత్తమ ఆర్గనైజర్‌గా అభిషేక్ రెడ్డికి సన్మానం

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని నరసింహుని పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సంధి మల్లారెడ్డి కుమారుడు సంధి అభిషేక్ రెడ్డి కావేరి సీడ్స్ లో విత్తన ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో నిలవడంతో ఉత్తమ ఆర్గనైజర్ గా గురువారం హైదరాబాదులో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కావేరి సీడ్స్ ప్రతినిధులు సన్మానం చేశారు. అభిషేక్ రెడ్డి హైదరాబాదు సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ ఈ సంవత్సరం జనవరిలో రాజీనామా చేశారు. కావేరి సీడ్స్ లో ఉత్తమ ప్రతిభ కనపరిచి విత్తన ఉత్పత్తిలో ప్రథమ స్థానం నిలవడం,కావేరి సీడ్స్ ను రైతుల లోకి తీసుకెళ్లేందుకు ముఖ్యపాత్ర పోషించిన సందర్భంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయంపై ఇష్టంతో సాఫ్ట్వేర్ ఉద్యోగానికి రాజీనామా చేశానన్నారు. మంచి మెలుకువలతో వ్యవసాయం చేస్తే అధిక దిగుబడి సాధించవచ్చన్నారు.

## నేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చర్మ సంబంధిత ప్రత్యేక వైద్య శిబిరం

ఎండపల్లి, ప్రభాతవార్త:

మండల ప్రజలకు ,ప్రత్యేక చర్మ సంబంధిత వ్యాధులతో బాధ పడుతున్న గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి నేడు శుక్రవారం రోజున చర్మ సంబంధిత ప్రత్యేక వైద్యులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెల్గటూర్ కు రావడం జరుగుతుందని , అలాగే చర్మ సంబంధిత వ్యాధులు అయినా నల్ల బొంగు, పిగ్మెంటేషన్, దురద ,గజ్జి ,తామర ,లాంటి మొదలగు చర్మ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు నివారణ కోసం వారి ఆధార్ ధ్రువీకరణ పత్రం తీసుకొనివైద్యుల్ని సంప్రదించాలని ఆశా కార్యకర్తలు కోరారు,

## హిందుత్వంలో సనాతన జీవన విలువలు

- వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

- విధ్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి

ఆయాచితుల లక్ష్మణ రావు

వేములవాడ, ప్రభాతవార్త:



హిందుత్వ జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయ పరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని విధ్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి ఆయాచితుల లక్ష్మణ రావు అన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాల్లో భాగంగా ఆర్ఎస్ఎస్ వేములవాడ ఖండ ఆధ్వర్యంలో స్థానిక త్రినేత్ర ఫంక్షన్ హాల్‌లో విజయదశమి ఉత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా ఆయన పాల్గొని మాట్లాడారు. వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని అన్నారు. 1925లో ప్రారంభమైన ఆర్ఎస్ఎస్ నేడు దేశ వ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశ భక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పని చేస్తుందన్నారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘం పెంపొందిస్తుందని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటు పడాలని సూచించారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ మనోహర్ పాల్గొనగా, వేములవాడ పట్టణ, పరిసర గ్రామాల స్వయం సేవకులు పాల్గొన్నారని ఖండ కార్యవాహ కొండం పుల్లా రెడ్డి తెలిపారు.

## అన్నపూర్ణ దేవి అలంకరణలో అమ్మవారు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



దుర్గామాత శరన్నవ రాత్రి ఉత్సవాల లో భాగంగా గురువారం రోజున మండల కేంద్రం లోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం, శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయాలలో అమ్మవారు అన్నపూర్ణ దేవి, భీమ్రాజు పల్లి లో శాకంబరీ మాత, మండల కేంద్రంలో వాసవి మాత ఆలయంలో కాత్యాయని దేవి, శ్రీరాములపల్లిలో కూశ్మాండ దేవి దర్శనమిచ్చారు. మండల కేంద్రంలోని భక్తాంజనేయ స్వామి దేవాలయంలో విజయ దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అన్న ప్రసాదం అందించారు.ఈ కార్యక్రమాలలో వాసవి మాత ఆలయ కమిటీ చైర్మన్ చాడ సత్తయ్య, భీమ్రాజు పల్లి దుర్గా భవాని,సేవా సమితి వ్యవస్థాపకులు బొమ్మన కుమార్, గొల్లపల్లి విజయ దుర్గ,నవదుర్గ సేవ సమితి సభ్యులు, శ్రీరాములపల్లి దుర్గామాత ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు పల్లెర్ల వినయ్ గౌడ్, ఉపాధ్యక్షులు ఏలేటి శివకుమార్, వైశ్య సంఘ పట్టణ అధ్యక్షులు అనంతుల భూమయ్య,బీరాంజ్ పల్లి దీక్ష స్వాములు, నిర్వాహకులు సింగారం మహేష్, కంది స్వామి, పొట్ట తిరుపతి, శ్రావణ్, మహేష్, రూపేష్, సందీప్, ఆకాష్, పవన్, పెద్దయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సప్త శతి చండీయాగం

పెగడపెల్లి , ప్రభాతవార్త:



మండలంలోని నామాపూర్ గ్రామంలో సీతారామాంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలో వైభవంగా సప్త శతి చండీయాగం గురువారం నిర్వహించారు.దుర్గ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మాహ చండీయాగం పండితులు ధీరజ్ ఆచార్య పర్యవేక్షణల్లోసాత్విక్ శర్మ హర్షిత్ ఆచార్య బృందం ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణ మధ్య అంగరంగా వైభోగరంగా కనుల పండుగగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం కొమురవెల్లి ఆనందం ప్రసున ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం


ధర్మపురి, ప్రభాతవార్త:



ఆరోగ్య మహిళ,శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం లో భాగంగా మండలంలోని నేరెళ్ల గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇట్టి వైద్య శిబిరంలో డాక్టర్ సోమేశ్వర్, పిల్లల వైద్యు నిపుణులు మానస, కంటి వైద్య నిపుణురాలు సభ ఫాతిమాలు 91 మంది రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు.అలాగే బి. పి, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి తగు సూచనలను అందించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణులుశివకుమారి, అస్మ తరున్నుం, సిహెచ్ ఓలు శ్రీనివాస్ ,శాంతి పాల్గొన్నారు.

## పెరిగిన గోదావరి నీటిమట్టం

ధర్మపురి, ప్రభాతవార్త:



గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంతో పాటు గోదావరి ఎగువ ప్రాంతాన కురుస్తున్న భారీ వర్షాలతో ధర్మపురి లో గోదావరి నది నీటిమట్టం పెరిగింది. స్థానిక సంతోషిమాత దేవాలయం మెట్ల వరకు నది ప్రవహిస్తుండగా, గోదావరి నదికి వెళ్లే భక్తులను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. గోదావరి తీర ప్రాంత ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు పేర్కొన్నారు.

## శాకాంబరి రూపంలో అమ్మవారి దర్శనం

ధర్మపురి, ప్రభాతవార్త:



దసరా నవరాత్రోత్సవాల్లో భాగంగా ధర్మపురి క్షేత్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అమ్మవారికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి,వివిధ కూరగాయలతో అలంకరించగా అమ్మవారు భక్తులకు శాకాంబరి రూపంలో దర్శనమిచ్చారు. ఉదయం వేళలో వెద పండితులు, అర్చకులు చండీ పారాయణం, దేవి భాగవత



పారాయణం, కన్యక, సుహాసిని తదితర పూజలు నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో హాజరై, అమ్మవారిని దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ కమిటీ సభ్యులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నృసింహాలయంలో మహా క్షీరాభిషేకం

ధర్మపురి, ప్రభాతవార్త:



స్వాతి నక్షత్రం సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవాలయంలో గురువారం అర్చకులు స్వామి వారికి మహా క్షీరాభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహాక్షీరాభిషేకం, హారతి, మంత్ర పుష్పం తదితర పూజా కార్య క్రమాలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో స్వామివారిని అలంకరించగా, భక్తులు అధిక సంఖ్యలో నృసింహాలయంతో పాటు అనుబంధ ఆలయాలను దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు

బీర్పూర్ ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్తినులు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మను పేరించి మాట్లాడుతూ దేవుణ్ణి పూలతో అందమైన పాటలతో చప్పట్లతో చూడముచ్చటగా ముందస్తు బతుకమ్మ వేడుకలు ఈ సందర్భంగా కరస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ పువ్వులను తరతరాలుగా పూజించే ఆచారం అయిందని మనం పువ్వులను పూజిస్తాం కానీ పూవులనే దేవునిగా భావించి పూజించే పవిత్ర పండగ బతుకమ్మ అని తెలంగాణ కే ప్రత్యేకమైన ఈ పండగను ప్రతి సంవత్సరం ఘనముగా నిర్వహిస్తున్నామని తెలిపారు.. ఈ కార్యక్రమం లో వివిధ ఆకృతులలో విద్యార్థినిలు చేసిన బతుకమ్మలు, బతుకమ్మ వేశాధారణ లో అమ్మాయిలు ఆహుతులను ఆకట్టుకున్నారు, విద్యార్థినిలు ఉత్సాహంగా బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు.. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తా

## -రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండలం రాయపట్నం, దోనూరు గ్రామాల్లో గురువారం నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. రాయపట్నం గ్రామం లో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడి భవన నిర్మాణ పనులను, రూ.5 లక్షల వ్యయంతో చేపట్టిన అంబేద్కర్ సంఘ భవన నిర్మాణ మిగులు పనులను ప్రారంభించారు. అలాగే దోనూరు గ్రామంలో రూ.16 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మాణాన్ని ప్రారంభించిన అనంతరం రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లక్ష ్మణ్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. అలాగే



ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ , చిలుముల లావణ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, సంగ నర్సింహులు, చిలుముల లక్ష ్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహాలు త్వరితగతిగా పూర్తి చేసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

చందుర్తి సెప్టెంబరు 25 ప్రభాతవార్త:



ఇందిరమ్మ గృహా నిర్మాలను లబ్ధిదారులు వెంటనే పూర్తి చేసుకోవాలని, ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు ఇచ్చారు. చందుర్తి మండల కేంద్రంతో పాటు కట్టలింగంపేట గ్రామాల్లో తుది దశకు చేరుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను క్షేత్ర స్థాయిలో కలెక్టర్ గురువారం పరిశీలించారు. చందుర్తి మండల కేంద్రంలో పోలిశెట్టి లక్ష్మి, కట్టలింగంపేటలో పల్లికొండ మోనిక, మారుపాక నర్సవ్వ, కొంక సృజన ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటుండగా వారితో కలెక్టర్ మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు దీపావళి లోగా పూర్తి చేసుకుని గృహ ప్రవేశం చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు క్యాప్చర్ చేస్తూ ఆన్ లైన్ లో నమోదు చేయాలని ఏఈని ఆదేశించారు, లబ్ధిదారులకు ప్రభుత్వ తరఫు నుంచి ఆర్థిక సహాయం సకాలంలో అందేలా అధికారులు చూడాలని, పెండింగ్ ఉండకుండా జాగ్రత్త వహించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఇసుక తీసుకెళ్ళేందుకు కూలీ, రవాణా చార్జీలు మాత్రమే లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందని, జిల్లాలో ఎక్కడైనా 1500 కంటే ఎక్కువ ట్రాక్టర్ ఇసుక సరఫరా కోసం వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇసుక కోసం ఇబ్బందులు ఎదురైతే సంబంధిత తహసీల్దార్లను సంప్రదించాలని, లబ్ధిదారులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట గృహ నిర్మాణ శాఖ పిడి శంకర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ రాజమోహన్ తదితరులు ఉన్నారు.

# మిషన్ భగీరథ పేరిట రోడ్లు తవ్వేస్తున్నారు

## -అసంపూర్తిగా, అస్త వ్యాస్తంగా పనులు

## -లక్ష లాధి రూపాయల ప్రజా ధనం వృథా

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం లో మిషన్ భగీరథ పేరిట రోడ్డును నిలువునా చీరేస్తూ, తవ్వేస్తున్నారు. దీంతో రోడ్డుపై నడిచే వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు, అంతరాయం జరుగుతుందని ప్రభాత వార్త ద్వారా ఆరోపిస్తున్నారు. గత నాలుగు రోజుల కిందట సుందరగిరి లోని ఎక్స్ రోడ్డు వద్ద మిషన్ భగీరథ లీకేజి అయిందంటూ రోడ్డును జేసీబీలతో ఇష్టారాజ్యాంగ తవ్వేశారు. గుట్టలను తలపించే ఎత్తులో తవ్వేశారు. నిపుణుల సలహాలు కాకుండా స్వంత నిర్ణయాలతో తవ్వి రెండు రోజుల పాటు ప్రజలను ఇబ్బంది పెట్టారు. ఈ తవ్వకాల్లో బీ ఎస్ ఎన్ ఎల్ లైన్లు కూడా తెంచి వేశారని పూడ్చుటానికి మరింత జాప్యం చేశారని బీ ఎస్ ఎన్ ఎల్ అధికారులు, సిబ్బంది సైతం ఇబ్బంది పడ్డారు. పూడ్చి వేయటం పూర్తి అయిన వెంటనే రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండటం తో పూడ్చిన గొయ్యిలు మరింతగా లోతుగా మారడం, అందులో వాహనాలు దిగబడటం జరగడం వలన వాహన దారులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ప్రభాత వార్త ద్వారా ఆరోపిస్తున్నారు. మిషన్ భగీరథ తవ్వకాలు పూర్తి స్థాయిలో పూడ్చక పోవడం వలన, కనీసం ప్రమాదం సూచికలు ఏర్పాటు చెయ్యక పోవడం మిషన్ భగీరథ అధికారుల, సిబ్బంది నిరక్ష ్యం స్పష్టంగా కనిపిస్తుంది. కేవలం మిషన్ భగీరథ అధికారుల నిరక్ష ్య ధోరణి కారణంగా నిత్యం





సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని చిగురుమామిడి మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. సుందరగిరి ఎక్స్ రోడ్డు వద్ద జరిగిన తీరే ఇందుకు ఉదాహరణ గా చెప్పవచ్చు. ఇప్పటికి కూడా పూర్తి స్థాయిలో పూడ్చక పోవడం వలన తలెత్తే ఇబ్బందులు, నిత్యం ఇష్టారాజ్యంగా తవ్వే తవ్వకాల గురించి మానవ హక్కుల కమిషన్ కు త్వరలో ఫిర్యాదు చేయనున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

# ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి

## - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:



ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని, తద్వారా సమాజంలో సైతం శాంతి ఏర్పడుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం వేములవాడలోని శ్రీ వాసవి ఆర్య వైశ్య అభ్యుదయ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించి రాజశ్యామల దేవి కుంకుమ పూజ, పల్లకి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత ఉంటుందని, దేవా దేవి అమ్మవార్ల దీవెనలతో అందరూ సంతోషంగా ఉండాలని అన్నారు. దేవి నవరాత్రుల సందర్భంగా దేశ వ్యాప్తంగా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని తెలిపారు. రాజన్న ఆలయంలో అమ్మవారు ప్రతి రోజూ వివిధ రూపాల్లో దర్శనం ఇస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందన్నారు. ప్రజలకు బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## మద్యం షాపుల రిజర్వేషన్లు

# డ్రా పద్ధతిలో ఖరారు

### -జిల్లాలో మొత్తం 48 దుకాణాలు

### -గౌడ్లకు 9, ఎస్సీలకు 5 కేటాయింపు

### -జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

జిల్లాలో 2025 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపులకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ప్రకారం రిజర్వేషన్లు డ్రా పద్ధతిలో ఖరారు చేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. నూతన మద్యం దుకాణాల కోసం రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం ఎక్సైజ్ శాఖ, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖ అధికారుల సమక్షంలో డ్రా ను కలెక్టర్ చేపట్టారు. జిల్లాలో మొత్తం 48 దుకాణాలు ఉన్నాయని, గౌడ్లకు 9, ఎస్సీలకు 5 రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని కలెక్టర్ వెల్లడించారు. రౌండ్ల వారిగా డ్రా తీయడం జరుగుతుంది అన్నారు. ఎస్సీలకు డ్రా పద్ధతిలో వచ్చిన దుకాణాల నంబర్లు 14, 28, 34, 40, 43 గౌడ్లకు డ్రా పద్ధతిలో వచ్చిన 9 దుకాణాల నంబర్లు 02,15,17,18,33,36,38 ,46,48 ఈ నెల 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు తీసుకోబడుతుందన్నారు. అప్లికేషన్లు ఇచ్చేందుకు ఆఖరి గడువు వచ్చే నెల18 తేదీ కాగా, వచ్చే నెల 23వ తేదీన దుకాణాల లైసెన్స్ కేటాయించేందుకు డ్రా తీయడం జరుగుతుందన్నారు . డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి రాధాకృష్ణారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, సీఐలు, తదితరులు పాల్గొన్నారు.